# సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 20 ఫిబ్రవరి 2025 : పేజీలు 8


## జగన్ వ్యాఖ్యలపై దీటుగా బీటెక్ రవి కౌంటర్




**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల ఎమ్మెల్యే జగన్ వ్యాఖ్యలకు దీటుగా పులివెందుల టీడీపీ ఇంచార్జిలి బీటెక్ రవి కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టప్రకారమే మా ప్రభుత్వం వ్యవహరిస్తోంది వంశీ విషయంలో అదే జరిగింది. కక్షసాదింపుగా మా ప్రభుత్వం చేయలేదు. వైసీపీ ప్రభుత్వంలో కడప టౌన్ సిఐగా పనిచేసిన అశోక్ రెడ్డిపై మేము ఎక్కడ కక్షసాధింపు చర్యలు తీసుకోలేదు సీఐ అశోక్ రెడ్డి గత వైసీపీ ప్రభుత్వ ఆదేశాల మేరకే చేశాను తప్ప ఉద్దేశపూర్వకంగా చేయలేదు అని గత ప్రభుత్వంలో సీఐగా చేసిన అతనే చెప్పుతున్నాడు పోలీసులను బెదిరించడం మానుకో అని హితువు పలికారు. ప్రజాస్వామ్యంలో జగన్ చీడ పురుగులాంటి వాడు మగవారి అందాల గురించి మాట్లాడడం సిగ్గుచేటు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాం,పులివెందులకు ఉప ఎన్నిక వస్తే స్వాగతిస్తాం 60 రోజులు అసెంబ్లీకి పోకుండా ఉంటే అనర్హత వేటు పడుతుంది ఇది చట్టంలోనే ఉంది పులివెందులకు ఉప ఎన్నిక వస్తే అభివృద్ధి జరుగుతుంది అని పులివెందుల ప్రజలు అభిప్రాయపడుతున్నారు జగన్ ఏదో చేస్తాడు అని ఓట్లు వేశాం అని అసెంబ్లీకె పోనప్పుడు పులివెందులకు ఉపఎన్నిక వస్తేనే బాగుంటుంది అని పులివెందుల ప్రజలు ఉన్నారు.

## భూముల రీ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

### -జాయింట్ కలెక్టర్ అదితి సింగ్



**కడప, మేజర్ న్యూస్ :** జిల్లాలో భూముల రిసర్వే వేగవంతంగా, పకడ్బందీగా నిర్వహించి నివేదికలు సమర్పించాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు. బుధవారం విజయవాడ నుండి భూముల రిసర్వే పై అదనపు సీసీఎల్ఏ నక్కల ప్రభాకర్ రెడ్డితో కలసి సీసీఎల్ఏ జి. జయలక్ష్మి అన్నిజిల్లాల జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ జి. జయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాల్లో భూముల రిసర్వే పై ప్రత్యేక శ్రద్ధ వహించి పకడ్బందీగా నిర్వహించాలని, నివేదికలు పంపాలని, నివేదికల ఆధారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ విషయంపై క్షేత్ర స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. భూముల రిసర్వే ప్రక్రియ రెవెన్యూ శాఖలో అతి ముఖ్యమైన అంశమని అన్నారు. ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యం వహించారాదని అన్నారు. సీసీఎల్ఏ వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం కడప కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాల్ లో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ప్రజలకు అందాల్సిన పౌర సేవలు

మిగతా 2లో

## ఛత్రపతి శివాజీ జయంతి శోభాయాత్రలో పాల్గొన్న యల్లటూరు







**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** రాజంపేట నియోజకవర్గం, నందలూరులో నేడు చత్రపతి శివాజీ గారి జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆద్వర్యంలో ఘనంగా శోభాయాత్ర జరిగింది. ఈయాత్రలో జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు మరియు బిజెపి నాయకులు సాయి లోకేష్ , నాగోతు రమేష్ , పోతుగుంట రమేష్ ముఖ్య అతిధులుగా పాల్గొని యాత్ర తరువాత శివాజీ విగ్రహానికి పూలమాలలువేసి ఆయన చరిత్రను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాజీ జెడ్పిటిసి యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, పోతురాజు మస్తానయ్య, విశ్వనాథ్, హిమగిరి నాథ్ యాదవ్, తాటి సుబ్బరాయుడు, క్రిష్ణ యాదవ్, నరేంద్ర, టిడిపి మహిళా నాయకురాలు వాణి,ఆకుల చలపతి, గురివి గారి వాసు, తిప్పాయపల్లె ప్రశాంత్, మోడపోతుల రాము, ఏనుగుల బాలాంజనేయులు, సమ్మెట ఉమామహేష్, తోట శివశంకర్, గుణయాదవ్, సురేష్, సాయిరాజు ,మురళి, సుబ్బరాయుడు నందలూరు మండల కూటమి నేతలు, మండల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అభివృద్ధి మా బాట -సంక్షేమం మా మాట...

### -సుండుపల్లిలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం

### -సి.సి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు

**సుండుపల్లె,మేజర్ న్యూస్:** అభివృద్ధి మా బాట, సంక్షేమం మా మాట అదే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో గ్రామాల అభివృద్ధి కోసం పనిచేస్తుందని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం నాడు సుండుపల్లె మండలం,తిమ్మసముద్రం గ్రామంలో తిమ్మసముద్రం కస్పాలో సీ.సీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను చమర్తి జగన్

మిగతా 2లో



## మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం పునఃప్రారంభం

### - హాజరైన రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సిసోడియా,జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలో పునరుద్ధరించబడిన సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి (రెవిన్యూ) ఆర్.పి.సిసోడియా బుధవారం ప్రారంభించారు. ముందుగా సిసోడియాకు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి,జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్,సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ తదితరులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ గత సంవత్సరం జూలైలో అగ్ని ప్రమాదం సంభవించి సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్ధమైన సంఘటన అందరికీ తెలిసిందే. సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ చొరవ తీసుకుని తిరిగి కార్యాలయాన్ని పునరుద్ధరించడంతో మళ్లీ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అగ్ని ప్రమాదంలో దాదాపు 2,400 దస్త్రాలు దగ్ధం కాగా తిరిగి వాటిని పూర్తి స్థాయిలో సేకరించడం జరిగిందన్నారు. ప్రమాదంపై పూర్తిస్థాయిలో లోతుగా దర్యాప్తు జరుగుతోందని పేర్కొన్నారు. ఈ కేసులో ఇప్పటికే ఇద్దరు ఆర్డీవోలను మరియు కొంతమంది సిబ్బందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. అగ్ని ప్రమాదం జరిగిన తర్వాత తాను మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించిన సమయంలో ప్రజల వద్ద నుంచి 484 అర్జీలను స్వయంగా తీసుకున్నానని,వాటిల్లో దాదాపు 80 శాతం పూర్తయ్యాయని మిగతా అర్జీలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. డిప్యూటీ తహశీల్దార్ల కొరత మరియు

మిగతా 2లో

## చిన్న గొల్లపల్లి సర్పంచ్‌కు చెక్ పవర్ రద్దుచేసిన జిల్లా పంచాయతీ అధికారి

**సుండుపల్లె మేజర్ న్యూస్:** సుండుపల్లె మండల పరిధిలోని చిన్నగొల్లపల్లె గ్రామానికి సంబదించి పంచాయతీ నిధులు దుర్వినియోగంపై ఎంక్వాయిరీ చేయాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి కి జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్ కి బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిచెర్ల శివశంకరయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు డిఎల్‌పిఓ చిన్నగొల్లపల్లె గ్రామం సచివాలయం నందు విచారణ చేపట్టడం జరిగింది..సాధారణ నిధులు 113100/-రూపాయలు,15 వ ఆర్థిక సంఘం నిధులు 263125/-రూపాయలు మొత్తం 3 లక్షల 76 వేల 225 రూపాయలు దుర్వినియోగం చేశారని సర్పంచ్ రామా జయచంద్ర మీద వచ్చిన అభియోగాలు నిరూపణ అయినందుకు డిపిఓ చెక్ పవర్ రద్దు చేస్తూ ఉత్తర్వులు జరీ చేయడం జరిగింది..క్షేత్రస్థాయిలో పూర్తిగా విచారణ జరిగితే ఇంకా పెద్ద మొత్తంలో నిధులు బయటపడతాయని మేము వేసిన రోడ్లకి బిల్లులు మార్చుకున్నారని రెడ్డిచెర్ల శివశంకరయ్య ఆరోపిస్తున్నారు. గ్రామంలో పూర్తిస్థాయిలో రోడ్లు, మోటర్లు, బోర్లు, ఎల్ఈడి బల్బులు, మట్టిరోడ్లు వీటిలో ఇంకా చాలా అవినీతి జరిగింది.. ఫీల్డ్ లో పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ జరిగితే తప్ప చిన్నగొల్లపల్లె గ్రామ ప్రజలకు న్యాయం జరగదని కర్ఖాఖండిగా తెలియజేస్తున్నాను.

## గీతాంజలి జూనియర్ కాలేజిలో ఘనంగా ఫేర్వెల్ డే కార్యక్రమం




**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** రాజంపేట పట్టణం లోని గీతాంజలి జూనియర్ కళాశాలలో బుధవారం ఫేర్వెల్ డే 18 వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల కరస్పాండెంట్ ఎస్ వెంకటరమణ, తెలుగుదేశం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ముస్లిం మైనార్టీ తెలుగుదేశం అధ్యక్షులు ఎస్ షామీర్ భాష, నాగేశ్వర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి రామకృష్ణంరాజు, పి రామాంజనేయులు, తెలుగు అధ్యాపకులు పి రామ్మోహన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2023 24 ఇంటర్ ఫలితాల్లో టాపర్ గా నిలిచిన బ్యాచ్కు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు ఎంతో ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో వై సూర్యనారాయణ, ఎం సునీత, వి రమేష్, పి విమల , ఏ నాగ మునీంద్ర, ఎం శ్రీధర్, రెడ్డయ్య, డిగ్రీ ప్రిన్సిపల్ పి సుబ్బరాయుడు, కే గంగరాజు, ఎం శ్రీనివాసులరెడ్డి, కె శ్రీహరి, డిగ్రీ కాలేజీ టీచింగ్ నాన్ టీచింగ్ వారు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉపాధి, ఇంటర్వ్యూలు



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్:**రైల్వేకోడూరు మండలంలోని నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కొరకు ఇటీవల బీసీ ఓసి మైనార్టీ తదితర ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఎంపీడీవో సిహెచ్ నాగార్జున ప్రత్యేకంగా నిరుద్యోగుల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. కాపులు, పలు రకాల ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకొని నిరుద్యోగులకు ఉపాధి ముఖ్యమని నిర్వహించినట్లు నాగార్జున తెలిపారు. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరుకి చెందిన పలువురు నిరుద్యోగులు ఇంటర్వ్యూలో పాల్గొన్నారు.

## రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల సాధనకు తలపెట్టిన మహాసభలను జయప్రదం చేయండి



**రామాపురం మేజర్ న్యూస్:** రాయలసీమ సాగునీటి తాగునీటి ప్రాజెక్టుల నిధులు కేటాయింపు సాధన కోసం తలపెట్టిన రాయలసీమ జిల్లాలో నెల్లూరు ప్రకాశం జిల్లాల మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రాలను అన్నమయ్య జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వి రంగారెడ్డి స్థానిక రైతు నాయకులతో మండల కేంద్రంలోని రైస్ మిల్ వద్ద కరపత్రాలు విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర నాయకత్వం ఆదేశం మేరకు ఈనెల 22, 23, 24 తేదీలలో రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టుల సాధన కోసం చేపట్టవలసిన కార్యచరణ తదితర అంశాలపై మహాసభలో చర్చించి నిర్ణయాలు తీసుకుంటారన్నారు ఈ మహాసభలను రైతాంగం అంతా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రభుత్వ ఆసుపత్రికి బెడ్లు వితరణ

**పీలేరు మేజర్ న్యూస్:** రిటైర్డ్ హెడ్మాస్టర్ బద్దల రాజారెడ్డి కూరపర్తి వారి పల్లి రేగళ్ళు గ్రామం పీలేరు మండలం స్వర్గస్తులైన వారి తల్లిదండ్రులు సిద్ధమ్మ నాగిరెడ్డి వారి జ్ఞాపకార్థం లక్ష 40 వేల రూపాయలు ఖరీదు చేసే 12 మంచములు 12 బెడ్లు 12 దిండ్లు 12 టూల్స్ పీలేరు ప్రాంతీయ వైద్యశాలకు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చంద్రారెడ్డి సభ్యులు నరసింహారెడ్డి ఆంజనేయులు కృష్ణయ్య పాల్గొన్నారు మరియు ఆసుపత్రి



మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్ఎంవో డాక్టర్ సరస్వతమ్మ నర్సింగ్ సూపరింటెండెంట్ షరీఫ్ జాన్ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఉషశ్రీ నరేష్ రెడ్డప్ప గురుస్వామి తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో గృహాలు ఎందుకు ఆపేశారో వైకాపా నేతలు చెప్పాలి

### -తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు



**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్:** రాయచోటి మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించిన పాలకవర్గ సభ్యులు వారి మనస్సాక్షిని అడగాలి ఆ గత ప్రభుత్వంలో 90 శాతానికి పైగా పూర్తి అయిన టిడ్కో గృహాలు ఎందుకునిలిచిపోయాయి? పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు అప్పుడు ఎందుకు ఆగిపోయాయి. ముస్లిం మైనార్టీలకు దుల్హన్ పథకం, రంజాన్, సంక్రాంతి, కానుకలు ఇలా వరుసగా చెప్పుకుంటూ పోతే.. అప్పుడు అలా ఎందుకు నిలిచిపోయాయో రాయచోటి ప్రజలకు చెప్పాలని తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు ఖాదర్ బాషా, మస్తాన్, అష్రఫ్, ఇమ్రాన్, పీరు లు డిమాండ్ చేశారు.ఆదివారం వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూమునిసిపల్ పరిధిలో లేని అంశాలు లేవనెత్తి గంటల తరబడి మంత్రి గారి భజన చేసుకోండి మేము వేళ్ళిపోతామని కౌన్సిలర్లు అనడం హాస్యాస్పదంగా ఉంది. గతంలో మీరు ఏ నాయకుడికి చెక్కభజన యయచేశారో అధికారులకే కాదు పట్టణ పుర ప్రజలందరికీ బాగా తెలుసు అన్నారు. గతమున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ పత్రాలను చింపేసి కౌన్సిలర్ కుర్చీలు లాక్కున్న మీరు మంత్రి పట్టణాభివృద్ధి కి సహకరించడం లేదని చెప్పడం, విమర్శించడం మంచి పద్ధతి కాదు అన్నారు. ప్రజలు ఓట్లు వేసి మీకు గెలిపిస్తే మంత్రి విలువ తెలిసేదని వారు చెప్పారు. మా నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించి మంత్రి పదవి లభించడంతో వైసిపి నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని వారు ఘాటుగా విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో.. 'చెప్పింది చేస్తాడు..చేసి చూపిస్తాడు'మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలోరాయచోటి నియోజకవర్గం ఎక్కడ అభివృద్ధి జరిగిపోతుందో అని వైకాపా నేతలకు నిద్ర పట్టడం లేదని అన్నారు. వారుగత ప్రభుత్వ వైకాపా పాలనలో భూ, ఇసుక దందా లో దోచుకున్నది, దాచుకున్నది ఎక్కడ బయటపడుతుందో అని భయభ్రాంతులకు గురవుతున్న విషయం అందరికీ తెలుసులే! అని వారు ఎద్దేవా చేశారు.

# సబ్సిడీ రుణాల ఇంటర్వ్యూలకు 196 మంది హాజరు



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం సబ్సిడీ లబ్ధిదారులకు జరిగిన ఇంటర్వ్యూలకు 237 మందికి గాను 196 మంది హాజరు కాగా 41 మంది ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఉదయం కార్యాలయంలో ఇండియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్, సప్తగిరి బ్యాంక్ మేనేజర్లు, ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 4 విభాగాలుగా ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్వ్యూలకు హాజరైన వందలాదిమంది లబ్ధిదారులతో కార్యాలయం కిటకిటలాడింది. ఇంటర్వ్యూలు హాజరైన లబ్ధిదారులకు ఈ నెల 26 నుండి 28 తేదీ లోపు లబ్ధిదారుల ఎంపిక అనంతరం మార్చ్ 3 5 తేదీలలో కలెక్టర్ 6 7 తేదీలలో జిల్లా కార్పొరేషన్ అనంతరం మార్చి 8 నుండి 12వ తేదీ లోపు సబ్సిడీ మంజూరు 13 నుండి 16వ తేదీ లోపు డాక్యుమెంటేషన్ పూర్తవుతుందని అధికారులు తెలిపారు. ఇంటర్వ్యూలలో ఇండియన్ బ్యాంక్ మేనేజర్ హరినాథ్ గుప్తా, ఏవో థామస్ రాజా, ఎంఈఓ త్యాగరాజు,ఏపీఎం గంగాధర్, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, మండల స్థాయి అధికారులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, బ్యాంకుల సిబ్బంది పాల్గొన్నారు.

## భూముల రీ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**(మొదటి పేజీ తరువాయి)**సంతృప్తి స్థాయిలో అందాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేయాలన్నారు. రెవెన్యూశాఖలో ఎక్కడాకూడా పెండింగ్ అంశాలు లేకుండా చూడాలన్నారు. జిల్లాలో భూముల రిసర్వే వేగవంతంగా, పకడ్బందీగా నిర్వహించి నివేదికలు సమర్పించాలని అన్నారు. భూముల రీసర్వే లో రెవెన్యూ, సర్వే ల్యాండ్ శాఖల అధికారులు నేరుగా రైతుల వద్దకే వెళ్లి వివరాలు సేకరించి, రికార్డులను పరిశీలించి నివేదికలు తయారు చేయాలని అన్నారు. అధికారులు ఖచ్చితంగా క్షేత్ర స్థాయి కి వెళ్లి భూముల రిసర్వే పై అబ్సర్వేషన్ చేయాలని అన్నారు. భూ రికార్డు లను సంతృప్తి కరంగా ఏలాంటి లోటుపాట్లను లేకుండా అప్డేట్ చేయాలని అన్నారు.ఇందుకు ఆయా తహసీల్దార్, విఆర్ఓలు భాద్యత నివహించాలని అన్నారు. విలేజ్ బౌండరీ, గ్రౌండు బౌండరీ తప్పనిసరి గా చేయాలని అన్నారు.రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఖచ్చిత సమాధానము ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, సర్వే ల్యాండ్ అధికారి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి మా బాట -సంక్షేమం మా మాట...

**(మొదటి పేజీ తరువాయి)**



మోహన్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా రాజంపేట నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పని చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నియోజక వర్గంలో రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కళ్ళి రెడ్డప్ప,మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు,సీనియర్ నాయకులు వేములయ్య, మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయుడు, సీనియర్ నాయకుల శివరాం నాయుడు, జనసేన మహిళా నాయకురాలు రెడ్డి రాణి,తెలుగు మహిళ నాయకురాలు కవిత, రాజగోపాల్ నాయుడు, ఓబులేసు, తిమ్మసముద్రం గ్రామ అధ్యక్షులు శివరాం,మాజీ సర్పంచ్ జయరాం నాయుడు, సీనియర్ నాయకులు మోహన్ నాయుడు, ఎల్వి రమణ, ఎస్సీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు చంద్రమౌళి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం పున:ప్రారంభం

**(మొదటి పేజీ తరువాయి)**తహశీల్దార్ల నియామకంపై మాట్లాడుతూ డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా డిప్యూటీ తహసిల్దార్లను త్వరలోనే నియమించడం జరుగుతుందని ప్రమోషన్ల విషయంపై,హైకోర్టులో కేసు జరుగుతోందని త్వరలోనే కేసు పరిష్కారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల నుంచి పలు అర్జీలను స్వీకరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయాన్ని పునరుద్ధరించి మళ్లీ ప్రారంభించడానికి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి (రెవెన్యూ) ఆర్.పి.సిసోడియాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని తిరిగి ప్రారంభించుకోవడం శుభపరిణామమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్,మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘాస్వరూప్,మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది,వివిధ మండలాల తహశీల్దారులు,తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంచేలా విధులు నిర్వర్తించాలి

ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు



**రాయచోటి రూరల్, మేజర్‌న్యూస్ :** పోలీస్ శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా విధులు నిర్వర్తించాలని, జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం రాయచోటి పోలీసుప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో నెలవారీ "నేర సమీక్షా" సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవ హరించాలని, ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులపై నిశితంగా సమీక్ష జరిపి, పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. నేర నిరూపణలకు శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ, ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి నేర పరిశోధన చేయాలని, అలవాటు పడిన నేరస్తులకు షీట్ తెరవాలని, పెండింగ్ కేసులు త్వరిత గతిన పరిష్కరించాలన్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై దాడులు చేయాలని ఆదేశించారు. క్రికెట్ బెట్టింగ్, జూదం జిల్లాలో ఎక్కడా జరగకుండా కఠినంగా వ్యవహరించాలని, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గతంలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన వారి కదలికలపై నిఘా ఉంచాలన్నారు.మరోసారిఅసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా హెచ్చరించాలని సూచించారు. చైన్ స్నాచింగ్ లు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, గతంలోచైన్ స్నాచింగ్‌కు పాల్పడిన నేరస్థులపై నిఘా ఉంచాలన్నారు. సైబర్ నేరాలు, నిషేధిత మత్తు పదార్థాలువల్లకలిగేఅనర్థాలపై యువతను, ప్రజలను చైతన్యవంతం చేయాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్‌లోభాగంగాగ్రామాలు,పట్టణా ల్లోని కాలనీలను సందర్శిస్తూ ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరిం చేందుకు కృషి చేయాలన్నారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి అత్యధిక ప్రాధాన్యతతో ఆచూకీ కనుగొని వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చేందుకు చర్యలుతీసుకోవాలనిఆదేశించారు. ఈ సమావేశంలో అదనపుఎస్పీ(అడ్మిన్)శ్రీ.యం.వెంకటాద్రి , మదనపల్లె డిఎస్పీ శ్రీ. డి.కొండయ్య నాయుడు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సీఐలు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి నమోదు చేసుకోవాలి

మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా



**సుండుపల్లి మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండలంలోని రైతు సోదరులందరూ విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరిగా మీ యొక్క రైతు సేవా కేంద్రములలో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎస్. మహబూబ్ బాషా పేర్కొన్నారు. మండలంలోని సుండుపల్లి 3, ముదుంపాడు రైతు సేవా కేంద్రాలలో జరుగుతున్న రైతు విశిష్ట సంఖ్య నమోదు ప్రక్రియను పరిశీలించడం జరిగింది. పట్టాదారు పాసుపుస్తకం ఉన్న రైతులు అందరూ కూడా వారి పేరు మీద రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాలని తెలియపరచడం జరిగింది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రైతులకు అందించే ఏ పథకం అయినా ఈ రైతు విశిష్ట సంఖ్య ద్వారానే అనుసంధానం చేయడం జరుగుతుంది. రైతు సేవా కేంద్రాలలో రైతులు తమ భూమి రికార్డులు, వన్ బి, ఆధార్ కార్డు, సెల్ ఫోన్ నెంబరు తీసుకొని రావలసి ఉంటుంది. ఆన్లైన్లో గుర్తింపు కార్డు నమోదు ప్రక్రియ పూర్తి చేసుకున్న వారికి త్వరలో గుర్తింపు కార్డులు కూడా జారీ చేయడంజరుగుతుంది.కావున రైతు సోదరులందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియపరచడంజరిగింది.ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, ఆర్ఎస్కే సిబ్బంది, మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

# వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో జాషువా

**రామాపురం మేజర్‌న్యూస్:** వేసవి దృష్టిలో పెట్టుకొని మండలంలోని ఏ గ్రామంలో కూడా తాగునీటి సమస్య లేకుండా ముందస్తుగానే చర్యలు చేపట్టాలని ఎంపీపీ గడికోట విజయలక్ష్మి అన్నారు. స్థానిక మండల పరిషత్ సభ భవనంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ గడికోట విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో జాషువా మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన సభ్యులకు వివరించారు. అనంతరం అయ్యా శాఖల పనితీరుపై అధికారులు సభలో సభ్యులకు తెలియజేశారు. అనంతరం పంచాయతీరాజ్ ఇంజనీర్ జగదీష్ మాట్లాడుతూ మండలంలో సిమెంట్ రోడ్లు ఫస్ట్ విడతలో పూర్తి చేశారని రెండో విడత పనులు మొదలు పెడుతున్నారన్నారు. ఎంఈఓ రామకృష్ణుడు మాట్లాడుతూ. నీలకంఠ రావుపేట బాలికల సంక్షేమ హాస్టల్ అభివృద్ధి కోసం 12 లక్షల రూపాయలు మంజూరుఅయ్యాయని ఈ పనులు త్వరలో టెండర్ ద్వారా పనులు చేపడతారుని అన్నారు. వ్యవసాయ అధికారి నాగమణి మాట్లాడుతూ ఈనెల 27 తేదీలోపు ప్రతి రైతు ఈ కే వై చేయించుకుని రైతు గుర్తింపు కార్డు పొందాలన్నారు. ఈ కార్డు పొందిన వారికి ప్రభుత్వం నుంచి వచ్చే వ్యవసాయ పథకాలు వారికి అందుతాయి అన్నారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో ఈ కేవైసీ చేయించడానికి వెళ్ళిన రైతులకు సర్వర్ సరిగా రాక చాలా మంది చేయించుకోలేదని అందుకోసం గడు వును పెంచాలన్నారు. కందులను మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నారనిఉలవ. వేరుశనగ పంటలకుకూడ గిట్టుబాటు ధర కల్పించాలని సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం పశువైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బర్డ్ ఫ్లో వ్యాధిపై సభ్యులకు వివరించారు. ఉద్యానవన శాఖ అధికారి నాగమణి మాట్లాడుతూ మండలానికి మూడు పేక హౌస్లు మంజూరయ్యాయి అన్నారు. ఇందులో 90% ప్రభుత్వం నుంచి సబ్సిడీ అందిస్తుందని మిగిలిన 10% రైతు వాటా ఉంటుందన్నారు. సస్య రక్షణ పై గ్రామాల్లో ప్రజలకు రైతులకు అవగాహన కల్పించమన్నారు. రామాపురం మండలన్ని కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించడంతో ఉపాధి హామీ పథకంలో కూలీలకు 150 పని దినాలు కల్పించిందనిఉపాధిఈసీశివయ్య తెలిపారు. మిగిలిన శాఖల అధికారులు వారి శాఖ పరంగా సభలో వివరించారు. ఈకార్యక్రమంలోమండల ఉపాధ్యక్షులు రవిశంకర్ రెడ్డి. తాసిల్దార్ రామాంజనేయులు. ఎంపీడీవో జాషువా ఎంఈఓ రామకృష్ణుడు. ఏవో నాగమణి. ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ. మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఐటిడిపి బలోపేతానికి రాటకొండ రాజేష్ కృషి అమోఘం

– టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ కితాబు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఐటిడిపి విభాగం బలోపేతానికి రాటకొండ రాజేష్ కృషి అమోఘమని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ కితాబునిచ్చారు.బుధవారం పట్టణంలోని నిమ్మనపల్లి సర్కిల్ నందు గల టిడిపి కార్యాలయంలో ఆర్.జె.వెంకటేష్ సమక్షంలో ఐటిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాటకొండ రాజేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఇందులోభాగంగాకేక్‌కట్ చేసి శాలువాతో సత్కరించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఐటిడిపి ఒక ప్రధానమైన విభాగమన్నారు. వైకాపా దుర్మార్గపు పాలనపై సోషల్ మీడియా వేదికగా ఐటిడిపి నాయకులు ఒక యుద్ధమే చేశారన్నారు. అంతేకా కుండా ఐటీడీపీ నాయకులు,కార్యకర్తలు ఎంతో ట్రాన్స్ప రెన్సీగా వ్యవహరిస్తారన్నారు. అయితేకొంతమంది కార్యకర్తలు గతంలో తాము ఏనాయకుడికిదగ్గర పనిచేశామో అతడికే అనుకూలంగా పని చేస్తుంటారన్నారు. వాస్తవానికి అధిష్టానం అభ్యర్థిగా ప్రకటించిన వ్యక్తికి అందరూ అనుకూలంగా పనిచేయాలన్నారు.అలా చేయని పక్షంలో అభిప్రాయ భేదాలు తలెత్తుతాయన్నారు. ట్రాన్స్పరెన్సీగా పనిచేయడంలో ఐటీడీపీ విభాగానికి మించింది లేదన్నారు,సీఎం చంద్రబాబు అభ్యర్థులను ప్రకటించిన వెంటనే ఐటిడిపి విభాగం నిరంతరం కష్టపడి పనిచేసి ప్రభుత్వ విజయంలో తనదైనపాత్ర పోషించిందని కొనియాడారు. నాయకుడు చంద్రబాబు నాయుడు ఒక్కడే,తెలుగుదేశం పార్టీ ఒకటే అనే లైనులో అందరూ పనిచేయాలని హితవు పలికారు.అదేవిధంగా రాటకొండ రాజేష్ టిడిపిలోఉన్నతపదవులుఅలంకరించాలని ,ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపు కోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాదెళ్ల రామచంద్రనాయుడు,కత్తిరామ్మూర్తి,జస్వంత్ చౌదరి, ఒంటికొండ రెడ్డెప్ప,రాజన్న, బాలాజీ, యస్వంత్ రెడ్డి,వెంకటరమణ, నారాయణలు పాల్గొన్నారు.

# రాముని విశిష్ట సుగుణాలే రామాయణం విశిష్టత



**నందలూరు, మేజర్‌న్యూస్ :** సిపి బ్రౌన్ భాషా పరిశోధక గ్రంథాలయం యోగి వేమన విశ్వవిద్యాలయం కడప, ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం నెల్లూరు వారు సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ ఘన సత్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా గంగనపల్లి వెంకటరమణ మాట్లాడుతూ సుగుణాలే రామాయణం లోని విశిష్టత అని ఆయన పేర్కొన్నారు. రామాయణంలో విశిష్టతలు అనే అంశంపై తాను సమర్పించిన పరిశోధక పత్రానికి కార్యక్రమ నిర్వాహకులు ఆచార్య మాడభూషి సంపత్ కుమార్, బ్రౌన్ గ్రంథాలయ సంచాలకులు పార్వతి, యోగి వేమన విశ్వవిద్యాలయం తెలుగు ఆచార్యులు ఎన్ ఈశ్వర్ రెడ్డి తదితరులు గంగనపల్లి వెంకటరమణను శాలువా, ధ్రువీకరణ పత్రంతో ఘనంగా సత్కరించారు. తెలుగులో రామాయణాలు – సామాజిక దృక్పథం అనే పేరుతో నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ సదస్సులో తనకు అవకాశం దక్కడం పట్ల గంగనపల్లి వెంకటరమణ సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయలలిత కుమారి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణను హృదయపూర్వకంగా అభినందించారు.

# 222 మంది దరఖాస్తుదారులు హాజరు



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** బీసీ,కాపు,మైనారిటీ కార్పొరేషన్ రుణాలకు 222మందిహాజరుఅయినట్లు ఎంపిడిఓ రామచంద్ర తెలిపారు. బుధవారం స్థానికమండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బ్యాంకర్ల సమక్షంలో జరిగిన సబ్సిడీ రుణాల ముఖాముఖిలో మొత్తం 326 మంది దరఖాస్తు చేసుకోగా 222 మంది హాజరయ్యారు.వీరిలో వడపోత కార్యక్రమం అనంతరం అర్హులనుగుర్తించివారి వ్యాపార కార్యకలాపాలకు సంభందించిన యూనిట్లను తనిఖీ అనంతరం రుణాల మంజూరు ప్రక్రియ పూర్తవుతుందన్నారు.

# రుణాల కోసం ఇంటర్వ్యూలు

**వీరబల్లి, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజవర్గం వీరబల్లి మండలంలో బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అవకాశం ప్రభుత్వం కల్పించడం జరిగింది. మండలంలో మొత్తం 32 యూనిట్లగాను, 286 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగింది. దరఖాస్తు చేసుకున్న వారికి బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉదయం 10 గంటల నుండి సాయంకాలం వరకు నిర్వహించడం జరిగింది. ఎక్కువ శాతం మహిళలే దరఖాస్తు చేసుకోవడం జరిగింది. 286 మంది గాను 221 మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఎంపీడీవో నూర్జహాన్ తెలిపారు. బ్యాంకుల అధికారుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. హాజరైన వ్యక్తుల నుండి సంబంధించిన సర్టిఫికెట్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి, సచివాలయ సిబ్బంది ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జాతరకు వచ్చే సామాన్య భక్తులకు పెద్ద పీట వేయాలి : ఆర్డీవో ఏ.శ్రీనివాసులు



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లి మండలం లోని అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి జాతర మార్చి 1,2 నా జరవనున్న గంగమ్మ జాతర సందర్భంగా సామాన్య భక్తులకు పెద్దపీట వేయాలని అన్నమయ్య ఆర్డీవో ఏ శ్రీనివాసులు అధికారులకు సూచించారు. బుధ వారం మండలంలోని స్థానిక గంగమ్మ దేవత ఆలయ ప్రాంగణంలో మండల స్థాయి అధికారులు సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులతో జాతర ఏర్పాట్లపై రివ్యూ చేశారు. జాతరకు వచ్చే సామాన్య భక్తులకు ఇటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని సూచించారు. తాగునీటి సమస్య తలెత్తకుండా అదనపు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. జాతర జరిగే మూడు రోజుల్లో పాటు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఎక్కడికి అక్కడ ఏర్పాట్లు ముందస్తుగా చేపట్టాలన్నారు. శానిటేషన్, మరుగుదొడ్లు స్నాన పుగదులు ఏర్పాటు చేసేలా అధికారులు చరో వచూపాలన్నారు. భారీ కెడ్లు ,చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలన్నారు. జాతర మూడు రోజులు ఆర్టిసి వారు ప్రత్యేక బస్సులను నడపాలన్నారు. వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. దాతల సహకారంతో మంచినీళ్ల ప్యాకెట్లు, వాటర్ బాటిల్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసేలా దాతలను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తహసీల్దార్ రామాంజనేయులు, ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు ,ట్రాన్ స్కో డి. ఈ.నాగముని స్వామీ, ట్రాన్ స్కో ఏ. ఈ.హరినాథ్, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ. ఈ.కిషోర్ కుమార్, కొనంపేట పిహెచ్ సి వైద్య అధికారి డాక్టర్ సిద్దయ్య, దేవాదాయ ఇన్స్పెక్టర్ శివయ్య, ఈ.వో. పి. ఆర్డి ఉషారాణి,ఎస్. ఐ.రవీంద్ర బాబు, ఎక్సైజ్ సి. ఐ.హిమబిందు, ఆర్టీసీ డి.ఎం, గ్రామ రెవెన్యూ అధికారి పుష్పరాజు టిడిపి నాయకులు మధన్ మోహన్, జనార్ధన మల్లికార్జున ఆంజనేయులువెంకట్రామరాజు,ఆలయ పూజారులు, చెల్లు గంగరాజు యాదవ్ చంద్ర,రెడ్డి శేఖర్, ఆలయ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించిన డీఈవో



**వీరబల్లి, మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజవర్గం వీరబల్లి మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , అదేవిధంగా కస్తూర్బాబాలికలగురుకులపాఠశాలలను అన్న మయ్య జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం బుధ వారం పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగామధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించడం జరిగింది.అదేవిధంగాజిల్లాపరిషత్ఉన్నత పాఠశాల లో పదో తరగతి చదువు తున్న విద్యార్థులు యొక్క శక్తి సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థు లకు జరగబోవు 10వ తరగతి పరీక్షల్లో ఎలా రాయాలన్నది,అనేఅంశంపైన సూచనలు సలహాలు ఇచ్చారు. విద్యార్థులకుచదువుతోపాటుక్రమశిక్షణ కూడా నేర్పాలనిఉపాధ్యాయులకుసూచించారు.విద్యార్థులకు మెనూపకారముమధ్యాహ్నభోజనాన్ని అందిం చాలని లేకుంటేకఠినమైనచర్యలుతప్పవని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి కృష్ణయ్య, ప్రధానోపా ధ్యాయులురెడ్డయ్య,ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ, నీటి సమస్యలు

కౌన్సిలర్ మదన మోహన్ రెడ్డి




**రాయచోటి, రూరల్ మేజర్న్యూస్ :** గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే రాయచోటి పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ,నీటి సమస్యలు ఏర్పడ్డాయని కౌన్సిలర్ పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం జరిగిన రాయచోటి మున్సిపల్ సర్వ సభ్య సమావేశంలో మదన మోహన్ రెడ్డి మాట్లాడుతూ 2021 వ సంవత్సరంలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి రూ 236 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, 300 కిమీ పైబడి పనులు చేయాల్సి ఉండగా నేటికీ కేవలం 50 కిమీ పనులు పూర్తి కాకపోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు.సదరు పనులను తెలంగాణాకు చెందిన కృషి ఇన్ ఫ్రా వాళ్ళు చేపట్టారని ఆయన గుర్తు చేశారు.రూ 98 కోట్లతో వెలిగల్లు నుంచి నూతనంగా పైప్ లైన్,5 ఓహెచ్ ఆర్ఆర్ ట్యాంక్ల నిర్మాణాలు చేపడితే ఓ హెచ్ ఆర్ఆర్ల నిర్మాణాలలో ఏ ఒక్కటీ గాని 5 అడుగుల ఎత్తు పిల్లర్లు కూడా నిర్మించలేదని ఆయన ధ్వజమెత్తారు.పార్క్ లు కు రూ 6.50 కోట్లుతో తిరుపతి నాయుడు కాలనీలో మొదలు పెట్టారన్నారు. పనులన్నీ అర్ధాంతరంగా ఆగిపోయి, నత్తనడకన సాగుచున్నాయన్నారు.కాంట్రాక్టర్లును డబ్బులు అడగడం వల్లే వాళ్ళు వెళ్లిపోయారని ఆయన ఆరోపించారు.మంత్రి మండిపల్లె రామ్ ప్రసాద్ రెడ్డి కృషితో వెలిగల్లు నుంచి 6 మండలాలకు హెచ్ ఎన్ఎస్ఎస్ క్రింద సాగునీరు , త్రాగునీరు అందించాలన్న ఉద్దేశ్యంతో రూ 300 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని,అదే విధంగానే గోకులాల షెడ్లు 280 మంజూరు, వాటికి వెంటనే బిల్లులు మంజూరు ,రూ36 కోట్లతో సీసీ రోడ్లు,రూ 8కోట్లతో ఆర్ అండ్ బి రోడ్ల అభివృద్ధి ,300 త్రాగు నీటి బోర్లు వేయించారన్నారు.ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంబేపల్లె పర్యటనకు వచ్చినప్పుడు రాయచోటి ప్రాంతంలో కోల్డ్ స్టోరేజీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లను మంజూరు చేయాలని మంత్రి మండిపల్లె రామ్ ప్రసాద్ కోరడంతో వాటిని ముఖ్యమంత్రి మం జూరు చేసారన్నారు. కంచాలమ్మ చెరువు పునరు ద్ధరణకు రూ.1.70 కోట్ల నిధులకు ప్రతిపాదనలు పంపామన్నారు. ఇనాయత్ ఖాన్ చెరువు అభివృద్ధికి కూడా ప్రతిపాదనలు పంపడం జరిగిందని, మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత కౌన్సిల్ పై ఉందన్నారు.మున్సిపల్ బాడీ పట్టణ అభివృద్ధిలో మంత్రి రామ ప్రసాద్ రెడ్డికి సహకరిం చాలని ఆయనకోరారు.రీజనల్ డ్రైవింగ్ ఇన్స్టిట్యూట్, రీజనల్ డ్రైవింగ్ ట్రైనింగ్ రీసర్చ్ సెంటర్ లను రాయచోటి లో ఏర్పాటుకు మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి కృషి చేస్తున్నారని మదన మోహన్ రెడ్డి సమావేశంలోవివరించారు. పట్టణంలో విలువైన ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా చూసుకోవాలని, పాత బస్ స్టాండ్ లో అంగల్ల దగ్గర అక్రమంగా కొందరు డబ్బులు వసూలు చేస్తున్నారని ,ఈ అక్రమ వసూళ్లను తక్షణమే అరికట్టాలని ఆయన అధికారులును కోరారు.పట్టణంలో పాత బస్ స్టాండ్, అన్నా క్యాంటీన్ , గౌతమ్ స్కూల్ వద్ద ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా చూడాలని ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా ,కౌన్సిలర్లు ,మున్సిపల్ కమీషనర్ వాసుబాబు,అధికారులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి వేడుకలకు ప్రతిష్టాత్మక ఏర్పాట్లు చేయండి

– అధికారులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అన్ని శివాలయాల్లో ప్రతిష్టాత్మకమైన ఏర్పాట్లు చేస్తున్నామని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రకటించారు.బుధవారం ఎమ్మెల్యే కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లిలోని శ్రీయోగ భోగేశ్వరస్వామి ఆలయం, శ్రీమంజునాథ స్వామి ఆలయం,సోమేశ్వర స్వామి ఆలయం,నీలకంఠ స్వామి ఆలయం,తవళంలో నేలమల్లేశ్వర స్వామి ఆలయం,వేంపల్లి మల్లయ్య కొండ,రామసముద్రంలోని వాళేశ్వర స్వామి ఆలయాల్లో శివరాత్రి పండుగ రోజు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లతో పాటు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత ఎంపిడిఓలను ఆదేశించడం జరిగిందన్నారు. శివాలయాలను సందర్శించే భక్తులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పించే బాధ్యత ఆలయ కమిటీలు,సంబంధిత అధికారుల దేనన్నారు.ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం,టిడిపి నాయకులు, ఎమ్మెల్యేగా తాను,ప్రభుత్వ అధికారులు సిద్ధంగా వున్నారని పేర్కొన్నారు.సకాలంలో భక్తులకు సేవలు అందిస్తూ,ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరుగు తుందన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ ప్రమీల,నాయకులు నీలకంఠ,జేసిబి మధుసూదన్ రెడ్డి, కమలామర్రి కృష్ణ,తమ్మిశెట్టి రామకృష్ణ,కంచర్ల మల్లికార్జున నాయుడు, చెంద్రాయుడు,దుబ్బిగాళ్ల భాస్కర్,రాజన్న,బాలమాలి శేఖర్,చిన్న మహేష్ నాయ కులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారులు,పోలీసులను మాజీ సీఎం జగన్ బెదిరించడం విడ్డూరం

– టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు



**ములకలచెరువు,మేజర్న్యూస్ :** మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారులు,పోలీసులను బెదిరించడం విడ్డూరమని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు అన్నారు.బుధవారం తంబళ్లపల్లి నియోజకవర్గం ములకలచెరువు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజంపేట పార్లమెంట్ కార్యనిర్వ కార్యదర్శి ఎర్రగుడి సురేష్,మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ కె.వి.రమణతో కలసి మాట్లాడుతూ వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి అధికారులను,పోలీసులను బెదిరించడాన్ని ఖండించారు.గత ప్రభుత్వ హయాంలో అధికారులను పోలీసులను ఎలా వాడుకున్నారో,రాష్ట్ర ప్రజలను ఎలా ఇబ్బంది పెట్టారో ప్రజలకు తెలుసుకుని ప్రతిపక్ష హెూదా కూడా లేకుండ చేశారన్నారు.కేవలం 11 సీట్లకు పరిమితం చేశారని ఎద్దేవా చేశారు.ఇలాంటి బెదిరింపు ధోరణితో ముందుకు సాగితే ఏపీలో మీ ఉనికి కనుమరుగు కాక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ మహిళా కార్యదర్శి గంగాదేవి,మాజీ ఎంపీటీసీ మహిరా చాంద్ బాషా,కాలా మహేష్, వేణుగోపాల్, రాము, మునుస్వామి, షఫీ, శంకర,రాజన్న,రఫీ,మధు,రామప్ప,నారాయణ,మస్తానప్పలు పాల్గొన్నారు.

# నిమ్మనపల్లి తహసీల్దారుగా కె.అమరనాథ్ బాధ్యతలు

– శుభాకాంక్షలు తెలిపిన పలువురు రేషన్ దుకాణాల డీలర్లు



**నిమ్మనపల్లె,మేజర్న్యూస్ :** మదనపల్లి నియోజకవర్గం,నిమ్మనపల్లి మండలతహసీల్దారుగాకె.అమరనాథ్ బాధ్యతలు చేపట్టారు.బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయనను మదనపల్లి నిమ్మనపల్లి మండలంలోనిపలువురురేషన్డీలర్లు మర్యాదపూర్వకంగా కలసి శాలువా, పుష్ప గుచ్ఛాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా మదనపల్లెకు చెందిన డీల్లర్లు రఘు,రమేష్, అంజనప్ప, ప్రభాకర్, వెంకట రమణలుఉన్నారు.ఈసందర్భంగావారుమాట్లాడుతూ మదనపల్లికి సుపరిచితులైన తహసీల్దార్ తిరిగి మదనపల్లి నియోజకవర్గం నిమ్మనపల్లి మండలానికిరావడాన్నిఆహ్వానించారు.ప్రజలసమస్యలనుగుర్తించివాటిని త్వరితగతినపరిష్కరించడంలో ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపుతారని ఆకాంక్షించారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నీతి శతకాలు పంపిణీ

**చిట్వేలి మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం నీతిశతకాల ఆధారంగా పిల్లలకు మంచి నేర్పించాలని ఎం.ఇ.ఓ. ఈశ్వరయ్య ,ప్రధానో పాధ్యాయులు ఎ.బి.యన్.ప్రసాద్లు అన్నారు. జ్ఞాన జ్యోతి కార్యక్రమంలో భాగంగా చిట్వేలి ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అంగన్వాడీ కార్యకర్తల శిక్షణా తరగతుల్లో నీతిశతకాల పుస్తకాలు పంపిణీ చేశారు.పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు,కవిమందల సుభాష్ చంద్రబోస్ రచించినసన్ని శతకము, తెలుగువీర శతకము పుస్తకాలను అంగన్వాడీకార్యకర్తలకుఉచితంగాపంపిణీ చేశారు. అందరికీ సుల భంగా అర్థం అయ్యేలా ఉన్న ఈ పద్యాలను చదివి తరువాత పిల్లలకు చెప్పాలని సుభాష్చంద్రబోస్తెలిపారు.ఈకార్యక్రమంలోసూపర్ వైజర్లు వసుంధర, సురేఖ,రాజేశ్వరిసి.ఆర్.పిచంద్రశేఖర్,ఐ.ఇ.డి వెంకట సుబ్బయ్య, ఆర్.పి.లు ,ఉపాధ్యాయులు డాక్టర్ స్వతంత్ర బాబు,నాగార్జున పాల్గొన్నారు.



# దేవస్థానం స్థలాన్ని ఆక్రమణకు గురి కాకుండా చూడండి

## తహశీల్దార్‌కు వినతిపత్రం



వేంపల్లె, మేజర్‌న్యూస్: పాపాఘ్ని నది అవతలి ఒడ్డున ఉన్న శ్రీవృషబాచలేశ్వర స్వామి దేవస్థానంకు చెందిన స్థలాన్ని ఆక్రమణకు గురి కాకుండా చూడాలని దేవస్థానం మాజీ చైర్మన్ దుంపాల ఎద్దుల కొండ్రాయుడు, మాజీ ధర్మకర్త పివి రమణ, విశ్వ హిందూ పరిషత్ సభ్యులు కోరారు. ఈ మేరకు బుధవారం రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ హరినాథ్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఎద్దుల కొండ ఆనుకొని ఉన్న పాపాఘ్ని నది ఒడ్డున వెలుగొటి సుబ్బయ్య అనే వ్యక్తి తన భూమి వరకే కాకుండా చుట్టు ప్రక్కల ఉన్న దేవాలయ స్థలాన్ని ఆక్రమించుకొన్నాడని తెలిపారు. దీంతో ప్రతి ఎడాది జనవరి 1న, సంక్రాంతి, ఉగాది పండిలతో పాటు మెట్ల ఉత్సాహం, బ్రహ్మోత్సవాలు జరుగుతున్నప్పుడు వేలాది మంది భక్తులు ఎద్దుల కొండపైకి వస్తారని చెప్పారు. ఈ క్రమంలో అక్కడికి వచ్చే భక్తులకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారని చెప్పారు. కావున ఆక్రమణకు గురి చేసిన వ్యక్తికి ఎన్ని సార్లు చెప్పిన వినడం లేదని తాహసిల్దారు ముందు వాపోయారు. అలాగే పండుగ రోజుల్లో స్వామి వారి రథం వచ్చుటకు కూడ ఇబ్బందులు ఎదర్కొంటున్నట్లు తాహసిల్దారు దృష్టికి తెచ్చారు. గతంలో పసుపులేటి సుబ్బారావు అనే భక్తుడు దేవస్థానానికి రస్తా కోసం భూమిని ఉచితంగా ఇచ్చినట్లు చెప్పారు. రస్తాను, భూమిని అంత ఆక్రమించుకొని కంచెను ఏర్పాటు చేసుకోవడంతో దేవస్థానంకు వచ్చే భక్తులకు ఇబ్బందికరంగా మారిందని చెప్పారు. కాబట్టి ఆక్రమణకు గురైన స్థలాన్ని, కంచెను తొలగించి భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు హరి ప్రవీణ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు పెడబల్లి సుష్మా, బాలస్వామిరెడ్డి, జగన్నాథరెడ్డి, సుబ్బారెడ్డి, రామకృష్ణారెడ్డి, జెయుడు, విశ్వ హిందు పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

# జ్ఞాన జ్యోతి శిక్షణ శిబిరాన్ని పరిశీలించిన అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ వీరేంద్ర



మైదుకూరు, మేజర్‌న్యూస్ : జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ వీరేంద్ర పేర్కొన్నారు. శిక్షణలో నేర్చుకున్న విషయాలను పిల్లలకు నేర్పించి అంగన్వాడి సెంటర్లు బలోపేతం చేసి ప్రాథమిక విద్యకు ముందు బలమైన పునాది వేయాలని తెలిపారు. తర్వాత పాఠశాలకు మొదటి సారిగా విచ్చేసిన ఏఎంఓ వీరేంద్రను, ఏఏఎంఓ విజయ భాస్కర్ ను శాలువా,పూల మాలతో పాఠశాల హెడ్మాస్టర్ గోశెట్టి రామ మోహన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ-2 నరహరి శర్మ ,డిఆర్‌పిలు బి.కె. సురేష్, జి.వి.మల్లేశ్వరరెడ్డి, సుధా మాధురి,ఎస్టీయు నాయకులు వై.వి. సుబ్బయ్య, పాఠశాల ఉపాధ్యాయులు యం. సురేంద్ర నాయక్ ,ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు



మైదుకూరు, మేజర్‌న్యూస్: మైదుకూరు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అన్ని బ్యాంకుల మేనేజర్ల ఆధ్వర్యంలో బి.సి. కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.వి.శ్రీధర్ నాయుడు పర్యవేక్షించారు. బి.సి.కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న మహిళలు, పురుషులు తమ ఆధార్ గుర్తింపు పత్రాలు ఒరిజినల్ సర్టిఫికెట్లతో బ్యాంకు అధికారుల ముందు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఓ నాగెంద్ర బాబు, కార్యాలయపు సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు మరియు వెల్ఫేర్ సహాయకులు పోలీసు వారు హాజరైనారు.

# గందరగోళంగా మారిన సబ్సిడీ రుణాల ఇంటర్వ్యూలు



వేంపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకొనేందుకు సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు చేసుకోవాలని కోరింది. దీంతో లబ్ధిదారులు ఉపాధి కోసం దరఖాస్తులు చేసుకోవడం జరిగింది. దరఖాస్తులు చేసుకున్న వారికి సబ్సిడీ రుణాలను మంజూరు చేసేందుకు బ్యాంకర్లు, అధికారులు స్థానిక ఎంపిడిఓ కార్యాలయం సమీపంలో ఉన్న వైఎస్ఆర్ సభా భవనంలో బుధవారం దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలను నిర్వహించారు. దీంతో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ ఇంటర్వ్యూకు హాజరు కావడంతో సభా భవనం అంతా దరఖాస్తుదారులతో నిండి పోయింది. సబ్సిడీ యూనిట్లు ఆయా కేటగిరికి సంబంధించి మండలానికి 38 యూనిట్లు మంజూరు అయినప్పటికీ 806 మంది దరఖాస్తులు చేసుకోవడం జరిగింది. దీంతో ఇంటర్వ్యూ రోజున దరఖాస్తులు చేసుకున్న వారందరూ రావడంతో దరఖాస్తులను పరిశీలించి, ఇంటర్వ్యూలు చేసేందుకు ఆయా బ్యాంకు అధికారులకు వీలు లేకుండా పోయింది. సబ్సిడీ రుణాలు మంజూరు చేసే బ్యాంకు అధికారులు ఏమి చేయని నిస్సహాయ స్థితిలో ఉండి పోయారు. సబ్సిడీ రుణాల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులు జిరాక్స్ కాపీలను అధికారులకు ఇచ్చి వెను తిరిగి వెళ్ళి పోవడం జరిగింది. అవగాహన రాహిత్యంతో ఇంటర్వ్యూలు జరపడంతో గందరగోళంగా మారిందని దరఖాస్తుదారులు వాపోతున్నారు. అధికారులకు జిరాక్స్ కాపీలు ఇచ్చేందుకు ఎగబడడం జరిగింది. ఎవరి కన్నీళ్లు తుడవడానికీ ఈ సబ్సిడీ రుణాలు అని దరఖాస్తుదారులు అంటున్నారు.పత్రికల్లో మాత్రం సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు ప్రకటనలు ఇవ్వడంతో ప్రతి ఒక్కరూ సబ్సిడీ రుణాలు పొందవచ్చు అనే ఆశతో దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని నిరుద్యోగ యువత వాపోయారు. అయితే ఏ పథకానికి ఎవరూ అర్హులన్న వాటిపై అధికారులు అవగాహన కల్పించడంలో విఫలమైనట్లు స్పష్టంగా కనపడుతున్నది. పూర్తిగా ఎ,బి, సి,డి గ్రూపుల్లో, ఒబిసి, కాపు యూనిట్లకు అన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు చెప్పడం జరిగింది. అర్హతతో పాటు అర్హత లేని వారు కూడ దరఖాస్తులు చేసుకోవడంతో దరఖాస్తుల సంఖ్య పెరిగి పోయింది. ఒక్కొక యూనిట్‌కు దాదాపు 30 మంది పోటి పడుతున్నట్లు అధికారులు అంటున్నారు. దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యవత ఒక్కరికి ఒక్కరూ సబ్సిడీ రుణాలు మంజూరు అవుతుందో లేదోనని చర్చించుకొంటూ వెళ్లి పోయారు. దరఖాస్తుదారులు ఎక్కువ కావడంతో వరుస క్రమంలో రావాలని ఎంపిడిఓ కుళాయమ్మ దరఖాస్తుదారులకు చెప్పిన వినక పోవడంతో అధికారులు జిరాక్స్ కాపీలను తీసుకొని దరఖాస్తుదారులను పంపించి వేశారు.

# మృత్యువుతో పోరాడుతున్న చిన్నారికి ఆర్థిక సాయం



అట్లూరు, మేజర్‌న్యూస్: బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని గుంతపల్లి ఎస్సీ కాలనీకి చెందిన లేఖన అనే అమ్మాయి బద్వేల్ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది చదువులో మంచి ప్రతిభను కనబరుస్తూ ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని లక్ష్యంతో ముందుకు సాగుతున్న తరుణంలో లేఖన బ్రెయిన్ ట్యూమర్ వ్యాధి బారిన పడడంతో తన జీవితంపై పెట్టుకున్న ఆశలన్నీ ఆవిరయ్యాయని లేఖన అనారోగ్యం పట్ల తల్లిదండ్రులు ఆందోళనకు గురై నా బిడ్డకు ప్రాణభిక్ష పెట్టండి అని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు తల్లిదండ్రులు సంపాదించిందంతా తన బిడ్డ వైద్యానికి ఖర్చు చేశామని అయినా ఫలితం లేదని ఇప్పుడు తమ వద్ద బిడ్డ వైద్యానికి డబ్బులు లేవని దాతల సాయంతో బెంగళూరులోని నిమ్ హాన్స్ హాస్పిటల్ కు వెళ్లి ఆపరేషన్ చేయించుకోవడానికి దాతలు ఎవరైనా ముందుకు వచ్చి తమ బిడ్డను ఆదుకోవాలని బుధవారం నేటి దినపత్రిక సూర్యలో 'ఆ చదువుల చిన్నారి తల్లికి ప్రాణ బిక్ష పెట్టి ఆదుకోండి సీఎం సార్ ' శీర్షిక వెలువడడంతో స్పందించిన అట్లూరు మండలానికి చెందిన టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న ఆ చిన్నారికి ఐదు వేల రూపాయలను ఆర్థిక సాయం చేశారు అనంతరం లేఖన తల్లిదండ్రులు రాజశేఖర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు పాలకొండు రాజశేఖర్ రెడ్డి ఇటీవల కాలంలో ఆయన ప్రజలకు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆపద ఉన్నవారికి తోడ్పాటు నందించే విషయంలో ఆయన స్పందించే తీరుపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# పర్యావరణ పరిరక్షణే.. మానవాళికి జీవనాధారం..

## ప్రతి ఒక్కరూ చెట్లను పరిరక్షించాలి.

## ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, టిడిపి ఇంచార్జ్ భూపేష్ రెడ్డి.



జమ్మలమడుగు మేజర్ న్యూస్:చెట్లను ప్రతి ఒక్కరు పరిరక్షిస్తూ పచ్చదనం పరిశుభ్రత పాటిస్తూ వర్యావరణాన్ని పరిరక్షిస్తేనే మానవాళి మనుగడ సాధ్యమవుతుందని జమ్మలమడుగు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చదిపిరాళ్ల ఆది నారాయణ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధి లోని ప్రొద్దుటూరు రోడ్డు, ముద్దనూరు రోడ్డు మరియు తాడపత్రి రోడ్డులలో డివైడర్లలో అలాగే మునిసిపాలిటీ పరిధిలోని పలు ప్రదేశాలలో వేలాది సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ నేటి కాలంలో వాహనాల రద్దీ పెరిగిపోవడంతో వాతావరణం కలుషితం అవుతుందని ప్రాణవాయువు అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. అనంతరం టిడిపి ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అభివృద్ధి పేరుతో ప్రతి ఒక్కరూ తమ ఇండ్ల వద్ద నిర్మాణాలు పెంచుకుంటూ పోతున్నారని కేవలం నిర్మాణాలే కాకుండా ప్రతి ఒక్కరి ఇంటి ఆవరణంలో మొక్కలు, చెట్లు ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. ఇండ్ల వద్ద మరియు పరిసరాలలో అధిక సంఖ్యలో చెట్లు మొక్కలు ఉంటేనే ఆక్సిజన్ అభివృద్ధి చెందుతుందని ప్రజలకు ఎలాంటి రోగాలు రాకుండా కలుషిత వాతావరణం లేకుండా స్వచ్ఛమైన గాలి లభిస్తుందని సూచించారు. అందువల్ల జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని మరియు నియోజకవర్గ పరిధిలోని ప్రజలు ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణలో మరియు వరిసరాల్లో బాధ్యతగా మొక్కలను నాటి వాటిని పరిరక్షించాలని అన్నారు.అప్పుడే ప్రజలకు స్వచ్ఛమైన గాలి లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వరరావు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి,ఎన్డీఏ కూటమి నాయకులు దేవగుడి యూత్ నాగేశ్వర్ రెడ్డి, నవనీష్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీరాముని జీవితం ఆదర్శం, స్ఫూర్తిదాయకం

### డాక్టర్ ఎన్.తులసి రెడ్డి



వేంపల్లి, మేజర్‌న్యూస్ : శ్రీరాముని జీవితం అందరికీ ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అని రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. బుధవారం వీరపు నాయిని పల్లి మండలం, అయ్యవారి పల్లి యస్సీ కాలనీలో నూతనంగా నిర్మించిన రామాలయంలో సీతారామ లక్ష్మణ ఆంజనేయ విగ్రహాల, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో తులసిరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ శ్రీ మహావిష్ణువు దశావతారాలలో 7వ అవతారం రామావతారం అన్నారు. ఉత్తముడైన మానవుడు ఎలా వుండాలో శ్రీరాముడు మానవ సమాజానికి చూపించాడని,అదేవిధంగా సీతా దేవి, లక్ష్మణుడు, ఆంజనేయుడు మానవ సమాజానికి మార్గదర్శకం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో సదాశివా రెడ్డి,సామ్రాట్,రామయ్య, ఉత్తన్న,నాగ రాజు, రమణ, వినయ్, పెద్ద సంఖ్యలో రామ భక్తులు పాల్గొన్నారు.

# గొట్లమిట్ట రహదారిలో చైన్ స్నాచింగ్

### బైక్‌పై లిఫ్ట్ ఇచ్చి బంగారు గొలుసు లాక్కొని వెళ్లిన దొంగలు



చక్రాయపేట, మేజర్‌న్యూస్: చైన్ శ్నాచింగ్ ఇపుడు గ్రామాలకు పాకింది.పట్టపగలు మహిళ మెడ లో నుండి చైన్ లాక్కొని దొంగలు పరారు అయ్యారు. ఇదంతా ఎక్కడో కాదు వైయస్ఆర్ కడప జిల్లా చక్రాయపేట మండలం గొట్లమిట్ట గ్రామంలో చోటు చేసుకుంది. గొట్లమిట్ట లో అంగన్వాడీ టీచర్‌గా పని చేస్తున్న నిర్మల చక్రాయపేటలో జరిగే అంగన్వాడీ కార్యకర్తల శిక్షణ కార్యక్రమంకు వెల్లె సమయంలో ఆటో కోసం ఎదురుచూస్తున్న ఆమెకు బైక్ పై వస్తున్న ఓ ఇద్దరు వ్యక్తులు లిఫ్ట్ ఇచ్చి దారి మధ్యలో బైక్‌లో పెట్రోల్ ఐపోయింది దిగమని చెప్పి మహిళ మెడలోనున్న చైన్ లాక్కొని పరారయ్యారు. పట్టపగలే ఇలా గ్రామాల్లో కూడా చైన్ స్నాచింగ్ దొంగతనాలు జరగడంతో చుట్టూ ప్రక్కల గ్రామాల మహిళలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. మహిళ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణయ్య తెలిపారు. అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని ఎస్సై కృష్ణయ్య సూచించారు.

# యడ్డానపూడి మల్లికార్జున ఆచారికి వైవీయూ డాక్టరేట్



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : యోగివేమన విశ్వవిద్యాల యం వ్యాపార నిర్వహణ (బిజినెస్ మేనేజ్‌మెంట్)లో యడ్డానపూడి మల్లికార్జున ఆచారికి డాక్టరేట్ ప్రకటించింది. యోగివేమన విశ్వవిద్యాలయంలో స్కాలర్‌గా ఉన్న ఆయన, వ్యాపార నిర్వహణ విభాగంలోని సహాఆచార్యుడు డా. పి.వి. వరప్రభాకర్ పర్యవేక్షణలో పరిశోధన నిర్వహించారు. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాయలసీమ ప్రాంతంలోని మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదా రు ల పెట్టుబడి ప్రవర్తన మరియు వైఖరిపై అధ్యయనం" అనే అంశంపై పరి శోధన చేసి గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి మార్గదర్శకత్వంలో నియమితులైన నిపుణుల బృందం యడ్డా నపూడి మల్లికార్జున ఆచారి సమర్పించిన థీసిస్‌ను పరిశీలించి ఆయన డాక్టరేట్‌కు అర్హుడని నిర్ణయించింది. యడ్డానపూడి మల్లికార్జున ఆచారి రాసిన పరిశోధన పత్రాలు పలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితమ య్యాయి. ఈ సందర్భంగా వైవీయూ ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి, ప్రిన్సి పాల్ రఘునాథ్ రెడ్డి, కులసచివులు ఆచార్య పుత్తా పద్మ, పీఆర్ సెల్ సంచా లకులు డా. పి.సరిత, అధ్యాపకులు, విద్యార్థులు, స్కాలర్లు ఆయనను అభినందించారు.

# ఉపాధి హామీ నిధులతో పూడికను తొలగించండి



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : మండల పరిధి లోని మైలవరం దక్షిణ కాలువ ప్రధాన కాలువలను ఉపకాలవలను ఉపాధి హామీ నిధులతో పూడిక తొలగించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.వి.సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం ఎంపీడీవో వెంకటరమణయ్య కు కాలువలోని పూడికను తొలగించాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మైలవరం దక్షిణ కాలువ ప్రధాన కాలువలో పూడిక, జమ్మును తొలగించాలని అన్నారు. రైతన్నకి వర్ష భావ పరిస్థితుల్లో మైలవరం రిజర్వాయర్ నుండి నీటి విడుదలకు అవకాశం ఉంటుందని తెలిపారు గత రెండు సంవత్సరాల నుండి మైలవరం దక్షిణ కాలవ ద్వారా రైతాంగానికి నీరు అందుతుందని పూర్తిస్థాయిలో రైతాంగానికి పంట పొలాలకు నీరు అందించేందుకు కాలువలు జమ్ముతో నిండిన నీరు ఎటు పోలేని పరిస్థితిలో ఉందని ప్రధాన కాలువలో పూడిక తొలగింపు కూడుకుపోయిన ఉపకాలవలను పుణ్య నిర్మాణం చేస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు ఇల్లూరు కృష్ణారెడ్డి, సిపిఐ యర్రగుంట్ల మండల సమితి నాయకులు ప్రతాప్, రైతు సంఘం నాయకులు చంద్ర రెడ్డి, దేవి ప్రతాప్ రెడ్డి సుబ్బరాయుడు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు రిజిస్ట్రేషన్‌పై అవగాహన కలిగి ఉండాలి

### వ్యవసాయ అధికారి జాకీర్ షరీఫ్ పిలుపు

కలసపాడు, మేజర్‌న్యూస్: ప్రతి రైతుకు రిజిస్ట్రేషన్ పై అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి ఎస్ జాకీర్ షరీఫ్ పేర్కొన్నారు. బుధవారం కలసపాడు మండలం లోని ఎగువ తంబలపల్లె గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి జాకీర్ షరీఫ్ మాట్లాడుతూ ప్రతి ఫార్మర్ రిజిస్ట్రేషన్ గురించి రైతులకు అవగాహన కల్పించి వివరాలు తెలియచేయడం జరిగిందన్నారు .ప్రతి రైతు గుర్తింపు సంఖ్య పొందుటకు రైతు సేవా కేంద్రం నందు వ్యవసాయ సహాయకుల వద్ద రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కె .మునికుమారి మరియు రైతులు పాల్గొన్నారు

# లిలింగాల ఎంపీడీవో కార్యాలయంలో బీసీ రుణాలకు ఇంటర్వ్యూలు



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండల ప్రజా పరిషత్ సభా భవనంలో బీసీ కార్పొరేషన్‌కు సంబంధించి లోన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ లింగాల మండలంలో 250 మంది బీసీ రుణాల కోసం దరఖాస్తు చేసుకునగా 202 మంది హాజరయ్యారు. వారికి ఇంటర్వ్యూలను పూర్తి చేశారు. దీనికి సంబంధించి లోన్ల వివరాలు త్వరలోనే పంపిస్తామని బ్యాంకు ప్రతినిధులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్లు,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లోకేశ్వరరావు, ఈవోపీఆర్డీ ఫ్లోరెన్స్ అధికారి, బీసీ లోన్స్ ఇంటర్వ్యూకు పెద్ద ఎత్తున కార్యక్రమం పాల్గొన్నారు.

# ఈనెల 23న సీనియర్ పురుషుల హాకీ జట్టు ఎంపికలు

పులివెందుల, మేజర్‌న్యూస్ : ఈనెల 23న పట్టణంలోని వైయస్ఆర్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ టర్ఫ్ హాకీ గ్రౌండ్‌లో హాకీ కడప జిల్లా సీనియర్ పురుషుల హాకీ జట్టు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు హాకీ కడప జిల్లా అసోసియేషన్ సెక్రటరీ యమ్ శేఖర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సెలక్షన్లలో ఎంపికైన జిల్లా సీనియర్ పురుషులజట్టు వచ్చే నెల ఆరవ తేదీ నుండి ఎనిమిదవ తేదీ వరకు హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యం లో గుంటూరు జిల్లాలో జరగబోవు 15 వ రాష్ట్రస్థాయి పురుషుల సీనియర్ హాకీ పోటీలలో పాల్గొంటారన్నారు. జిల్లా జట్టు ఎంపికలలో పాల్గొనబోవు సీనియర్ క్రీడాకారులు 01-01-1991 తర్వాత మరియు 31-12-2005 ముందు జన్మించి ఉండవలెను అని, క్రీడాకారులు తమవెంట ఓరిజినల్ ఆధార్ కార్డ్, బర్త్ సర్టిఫికెట్ తీసుకురావాలని తెలియజేసారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మండలం మండలవ్యవసాయం అధికారి నాగ లక్ష్మి మాట్లాడుతూ మహమ్మద్ భాష చంద్రగిరి రైతు అరటి పొలం మరియు. ఏ టి ఎం మోడల్ లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అక్కడికి వచ్చినగ్రామ రైతులు అధికారులు అందరూ కూడా ఆ పంటను పరిశీలించి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను సున్నంగా తెలుసుకుని వాటిని ఇక్కడ ఉన్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సహకారంతో పూర్తిస్థాయిలో పకృతి వ్యవసాయం చేస్తున్నాను అని అన్నారు గ్రామ రైతులు ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాకు ఎన్నో తెలియని విషయాలు తెలియజేసి పంటలు బాగా వచ్చేలా సలహాలు సూచనలు ఇచ్చినందుకు మంచిది మేడం అని చెప్పి తెలియజేశారు. అలాగే ఏటీఎం మోడల్ వల్ల మనకు అప్పటికి అప్పటికి ఆర్థికంగా ఇబ్బంది లేకుండా ఉంటుంది కనుక అందరూ ఏటీఎం మోడల్ వేసుకోవాలని సూచించారు.దశపర్ణి కషాయం మరియు జిగురట్టల ఫీల్డ్ లో పెట్టుకోవడం వల్ల ఉపయోగాలు అక్కడున్న పకృతి వ్యవసాయ సిబ్బంది తెలియజేశారు అలాగే ద్రవజీవామృతం డెమో చూపించి వాటి గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల్ వ్యవసాయ అధికారి నాగలక్ష్మి, వి ఏ ఏ రాఘువ,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సి డి ఐ సుభహన్ భీ, లక్ష్మీదేవి, జయలత, సి ఎస్ ఏ నుండి సీఈఓ పుష్పలత రైతులు పాల్గొన్నారు.

# సామాన్యుడి గళం వినిపించేలా "జనవాణి" కార్యక్రమం



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో బుధవారం నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో రాష్ట్ర నలు మూలల నుంచి ప్రజలు వివిధ సమస్యలపై అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జమ్మలమడుగు నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ నల్లం శెట్టి నాగార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ తాతం శెట్టి నాగేంద్ర ,టూరిజం డైరెక్టర్, స్టేట్ డాక్టర్ సెల్ ఇంచార్జ్ పాకనాటి గౌతమ్ రాజ్‌లతో కలిసి తాను మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలిపారు. ఈ మేరకు ఆయా సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన వినతులను అత్యంత వేగంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున జనసేన పార్టీ కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కడప జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ మెంబర్ పవన్ కుమార్ దుత్తలూరు శేఖర్ రెడ్డి మరియు చిన్న ఓబులేసు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

### ఈనెల 24న కడప జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా




వేంపల్లి, మేజర్‌న్యూస్: భవన నిర్మాణ సంక్షేమ మండలి బోర్డును పునరుద్ధరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామంజనేయులు, ఉపాధ్యక్షుడు చల్లా బాలాజీ, కోశాధికారి నాగేశ్వరరావు , మండల అధ్యక్షుడు దస్తగిరి కోరారు. గురువారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఈనెల 24న కడప కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కరపత్రాలు విడుదల చేశారు. 6 నెలలు గడుస్తున్నప్పటికీ చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయలేదన్నారు. ఏపి భవన నిర్మాణ సంక్షేమ మండలి బోర్డును పునరుద్ధరించాలని మేనిఫెస్టోలో సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. గత వైకాపా ప్రభుత్వ పాలనలో తమ బోర్డుకు సంబంధించిన నిధులను దారి మళ్లించి, నిర్వీర్యం చేసినట్లు వారు మండిపడ్డారు. అందుకు ఆ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారని, ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆ విషయాన్ని గుర్తించి పరిపాలించాలని తెలిపారు. కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారీగా జనం తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, రవి, సిద్దయ్య, వెంకటేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

కాశినాయన, మేజర్‌న్యూస్ : కాశినాయన మండలం నర్సాపురం వెలుగు ఆఫీసులో ఎంపీడీవో మైథిలి ఆధ్వర్యంలో బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూర చేయుటకు అర్హులైన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలానికి బీసీ కార్పొరేషన్ కింద 19 యూనిట్లు, కాపు కార్పొరేషన్ కింద 5. ఈ బీసీ కింద రెండు మంజూరు అయ్యాయన్నారు. అందుకు సంబంధించి 264 మంది దరఖాస్తు చేసుకోగా వారికి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ అధికారులు సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించారన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా వుండాలి -మంచి సమాజ భవిష్యత్‌కు బాటలు వేయాలి : డివైఎఫ్ఐ, ఎస్‌సిటి




జమ్మలమడుగు మేజర్ న్యూస్: యువత దేశానికి రేపటి భవిష్యత్ అని మంచి నడవడికతో చెడు వ్యసనాలకు బానిసై ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని జమ్మలమడుగు శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి తెలిపారు.బుదవారం జమ్మలమడుగులో స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా వద్ద డివైఎఫ్ఐ కడప జిల్లా కమిటీ ముద్రించిన సే నో టూ డ్రగ్స్ పోస్టర్స్‌ను జమ్మలమడుగు టీడీపీ ఇన్చార్జి భూపేశ్ తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆదినారాయణ రెడ్డి, భూపేష్ లు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో యువత ఫ్యాషన్ పేరుతో చెడు వ్యసనాలకు,మత్తు పదార్థాలకు బానిసై తమ భవిష్యత్‌ను నాశనం చేసుకుంటుంది అన్నారు.యువతకు అవగాహన కల్పించే ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న డివైఫ్ఐ వారికి అభినందనలు తెలిపారు.ప్రపంచంలోనే ఎక్కువ యువత శక్తి కలిగిన దేశం భారత్ ది అన్నారు.అటువంటి యువత సమాజ నిర్మాణం వైపు అడుగులు వేసి దేశానికి,తల్లిదండ్రులకు,పుట్టిన ఉరికి మంచి పేరు తీసుకు రావాలని అన్నారు.కూటమి ప్రభుత్వం సైతం డ్రగ్స్ నిర్వరణకు గట్టి కృషి చేస్తుందని దానికి తగ్గట్టు అధికారులకు సైతం కమిటీలు వేసి పర్యవేక్షిస్తూ డ్రగ్స్ నివారణకు చర్యలు చేపడుతోంది అన్నారు.యువత అవగాహనతో ఇటువంటి వాటికి దూరంగా వుండాలని మంచి భవిష్యత్ కు బాటలు వేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి వీరణాలశివకుమార్ మాట్లాడుతూ డివైఎఫ్ఐ పోరాటాలే కాదు సేవా, అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుంది అన్నారు. డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ముద్దు అని అందరం డ్రగ్స్ రహిత సమాజం కోసం అడుగులు వేద్దామని అన్నారు.భవిష్యత్ లో యువతకు అవగాహన కల్పించే సదస్సులు కూడా నిర్వహిస్తామని అన్నారు.కార్యక్రమంలో జమ్మలమడుగు అర్బన్ సీఐ లింగప్ప, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి,సురేంద్ర చారిటబుల్ ట్రస్ట్ (ఎస్‌సిటి) సీఈఓ చింతకుంట సురేంద్ర, డివైఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వ్యాధులపై సర్వే కార్యక్రమాన్ని చేపట్టండి

### ప్రభుత్వ వైద్యుడు నాగార్జున



ముద్దనూరు, మేజర్‌న్యూస్: అంటువ్యాధులు, అలాగే అంటు వ్యాధులు కాని వ్యాధులు, టీబీ తదితర వ్యాధుల పైన లక్ష్యం మేరకు సర్వే కార్యక్రమాన్ని చేపట్టాలని ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగార్జున తెలిపారు. ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం అంటువ్యాధులు, అంటువ్యాధులు కానీ వ్యాధులు, టీబి తదితర వ్యాధుల పైన సర్వే కార్యక్రమాన్ని చేపట్టాలన్న విషయంపై ఏఎన్ఎంలు, సిహెచ్ ఓ లకు డాక్టర్ నాగార్జున శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి సిబ్బందిని ఆదేశించారని ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండల ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. టీబి కేసులను గుర్తించి తగిన చికిత్స అందే విధంగా చూడాలని, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వాయి కల్ క్యాన్సర్,ఓరల్ క్యాన్సర్ వ్యాధులను ప్రతి సచివాలయం నుండి రెండు లేదా మూడు సస్పెక్టెడ్ కేసులను గుర్తించాలని, ప్రతిరోజు అన్ని సచివాలయాలనుండి 720 ఐడీలను జనరేట్ చేయాలని, డాక్టర్ నాగార్జున ఇక్కడి సిబ్బందిని ఆదేశించడం జరిగిందని, ముద్దనూరు మండలం విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు శోభకుమారి, రామారావు, సిహెచ్ వోలు, వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగిందని శ్రీనివాస్ రెడ్డి వివరించారు.

# నిబంధనల మేరకే వ్యాపార లావాదేవీలు ఉండాలి

### డీలర్లకు సూచనలు, జాగ్రత్తలు



ముద్దనూరు, మేజర్‌న్యూస్: వ్యవసాయ శాఖ నిబంధనల మేరకే డీలర్లు వ్యాపార లావాదేవీలను కొనసాగించాలని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి ఇక్కడి డీలర్లకు తెలిపారు. ముద్దనూరు మండలంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో డీలర్లతో సమావేశం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మరియు నాణ్యత ప్రమాణాల అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. నాణ్యత ప్రమాణాలు కలిగిన ఉత్పత్తులు ను మాత్రమే రైతులకు విక్రయించాలని తెలియజేయడం జరిగిందన్నారు. ప్రతి డీలర్ స్టాక్ రిజిస్టర్లు, ధరల పట్టిక,సక్రమంగా రాసి ఉంచుకోవాలని, అమ్మిన ప్రతి వాటికి నగదు బిల్లు ఇవ్వాలని, అలాగే ఎరువుల బస్తాలను డిబిటి పోర్టల్ లో ఎంటర్ చేసి రైతులకు అమ్మాలని, యూరియా కొరత లేకుండా చూడాలని తెలుపడం జరిగిందన్నారు.ప్రతి వారం స్టాక్ రిపోర్ట్,లు వ్యవసాయ కార్యాలయంలో అందించాలని, దుకాణాల్లో లైసెన్స్ కనపడేలా ఉంచాలని, అలాగే ప్రతి డీలర్ వ్యవసాయ శాఖ నిబంధనలు అనుసరించి వ్యాపార లావాదేవీలు కొనసాగించాలని డీలర్లకు సలహాలు, జాగ్రత్తలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా డీలర్లు పాల్గొన్నట్లు తెలిపారు.

# శివభక్తేంద్ర స్వామి పుస్తకావిష్కరణ సభను విజయవంతం చేయండి

### రచయిత మూల మల్లిఖార్జున రెడ్డి



ఖాజీపేట మేజర్‌న్యూస్: వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఖాజీపేటలో వెలసిన శివభక్తేంద్ర స్వామి ఆలయంలో ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి రచించిన శ్రీశివ భక్తేంద్ర స్వామి పుస్తక పరిచయ సభను ఆదివారం నాడు నిర్వహిస్తున్నట్లు సభ నిర్వాహకులు వైయస్సార్ జిల్లా రచయితల సంఘం కోశాధికారి డాక్టర్ కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి, మూల శివారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి శ్రీ శివ భక్తేంద్ర స్వామి ఆలయ నిర్మాణములో కీలక పాత్ర పోషించిన గోసుల వెంకట సుబ్బారెడ్డి పుస్తకావిష్కరణ సభకు సభాధ్యక్షులుగా వ్యవహరించనున్నారని, ముఖ్య అతిథిగా మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి, ఆత్మీయ అతిథులుగా తుడుములదిన్నె గ్రామ సర్పంచ్ కొత్తపల్లె కృష్ణారెడ్డి , మధురకవి విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, పుస్తక పరిచయకర్తగా ఆంధ్ర ప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య విచ్చేయనున్నారని తెలియజేశారు. ఈ పరిశోధనా గ్రంథం లో మల్లికార్జున రెడ్డి శ్రీ శివ భక్తేంద్ర స్వామి వారి జీవిత విశేషాలతో పాటు, ఆయన యోగ సాధన, చూపిన అలౌకిక మహిమలు, చేసిన సామాజిక సేవతో పాటు శివ భక్తేంద్ర స్వామి ఆలయ నిర్మాణ విశేషాలు, ఆలయ ప్రత్యేకతలు తదితర అంశాలను తెలియజేశారన్నారు. ఆధ్యాత్మిక సాధనలో ఉన్నవారు, స్వామి వారి భక్తులతో పాటు ప్రజలందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చునని అన్నారు.

# భద్రిపల్లె గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

### వ్యవసాయ అధికారిని మ్యాగీ



చాపాడు, మేజర్‌న్యూస్ :చాపాడు మండలంలోని భద్రిపల్లె గ్రామమందు బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మ్యాగీ పాల్గొన్నారు. అనంతరము మ్యాగీ మాట్లాడుతూ రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పకుండా చేయించుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియ ద్వారా రైతుకు ఒక విశిష్ట గుర్తింపు సంఖ్యను ఇవ్వడం జరుగుతుందని తద్వారా ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు ఇతర వ్యవసాయానికి సంబంధించిన సేవలు పొందటానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి రైతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన పథకాలు పొందాలంటే ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు తప్పక చేయించుకోవాలని తెలిపారు. అనంతరం పొలమును పరిశీలించి ఎరువులు తగు మోతాదు లో వాడుకోవాలని సూచించారు. పొలంలో నీరు ఎక్కువగా నిలబడకుండా చూచుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విఏఏ సురేష్, జడ్.బి.ఎన్.ఎఫ్ స్టాఫ్ మరియు రైతులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులకు పరిహారం ఇవ్వాలి

## ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : కడప జిల్లా బ్రహ్మం గారి మఠం మండలంలో గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూముల పోతున్న రైతులందరికీ న్యాయమైన నష్టపరిహారం ఇవ్వకపోతే ఆందోళన తప్పదని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం మల్లేపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న చెంచయ్యగారి పల్లి, శ్రీరాంనగర్, లింగాలదిన్నె , ఎదులాయిపల్లి, జోగు పల్లి, తదితర గ్రామాల్లో భూముల పోతున్న పంట పొలాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న రైతులతో ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా భూముల్లో రోడ్లు వేయడం చాలా దుర్మార్గకరమైందని ఆయన తెలిపారు. గతంలో గ్రామ సభలు పెట్టినప్పుడు రైతులకు నష్టపరిహారం ఇచ్చిన తర్వాతనే రోడ్డు పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చిన రెవెన్యూ అధికారులు ఈరోజు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన తెలిపారు. తహసిల్దార్ కార్యాలయంలో రైతుల భూములకు సంబంధించి సాంకేతిక లోపంతో సమస్యలు ఉండడంతో వాటిని పరిష్కరించి రైతుల భూములు పోతున్న రైతులందరికీ నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి. నేషనల్ రోడ్డు విస్తరణలో రోడ్డు వేస్తున్న సందర్భంలో పంట పొలాలన్నీ దుమ్ము ధూళితో పంటలకు తీవ్రమైన నష్టం వాటిల్లుతున్నదని రోడ్డు అధికారులు ఏమాత్రం కనికరం కూడా చూపలేదని ఆయన తెలిపారు. రోడ్డు విస్తరణలో భూములు పోతున్న వారందరికీ జిల్లా రెవిన్యూ అధికారులు మండల రెవెన్యూ అధికారులు నేషనల్ రోడ్డు హైవే అధికారులు చర్చించి అందరికీ నష్టపరిహారం ఇవ్వాలని లేని పక్షంలో రైతులను కలుపుకొని దశల వారి ఆందోళన పోరాటాలకు శ్రీకారం చుడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం కడప జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం కడప జిల్లా అధ్యక్షులు జి శివకుమార్ ప్రజా సంఘాల నాయకులు గండిసునీల్ కుమార్, అజయ్ కుమార్, రాహుల్, దేవా, శ్రీనివాసులు, గురు బ్రహ్మాచారి ,నారాయణ, గుర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కే.వెలమవారిపల్లిలో అరటి తోటకు నిప్పంటుకుంది



వేంపల్లి, మేజర్‌న్యూస్: వేంపల్లి మండలంలోని కె వెలమవారి పల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు శేఖర్ నాయుడు అనే రైతు తోటకు నిప్పు అంటుకొని 600 అరటి చెట్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. సమయానికి ఫైర్ ఇంజన్ రావడంతో 600 చెట్లు మాత్రం కాలాయని ఫైర్ ఇంజన్ రాకుంటే ఎన్ని తోట అంత కాలిపోయి భారీ నష్టం జరిగిఉండేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. చేతికి వచ్చిన పంట ఒక్కసారిగా ఇలా అగ్నికి ఆహుతి కావడంతో లబోదిబోమంటున్న రైతన్న ఆశాజనకంగా పంట దిగుబడి, ధర ఉన్నప్పటికీ ఇలా ఒక్కసారిగా ప్రమాదానికి గురవడంతో చేతికి వచ్చిన పంట దెబ్బతిందని మళ్లీ అప్పులకు కోరుకుంటామని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. అరటి చెట్లు కాలిపోవడంతో రైతుకు దాదాపు రెండు లక్షల మేర నష్టం వాటిల్లిందని రైతులు అన్నారు.ఇలాంటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ

## కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి




కమలాపురం, మేజర్‌న్యూస్ : నియోజకవర్గ పరిధిలోని బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం కడప పుత్తా ఎస్టేట్స్ నందు గల ఎమ్మెల్యే కార్యాలయంలో బాధితులకు అందజేసిన కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, నియోజకవర్గ పరిధిలోని బాధితుల వివరాలు, వల్లూరు మండలంలోని సిరిగిరెడ్డి రేవతికి, రూ. 7,07,541 లు, కల్లూరు వెంకటసుబ్బమ్మ రూ. 23,920లు, చెన్నూరు మండలంలోని గాజులపల్లి వెంకట సుబ్బమ్మ, రూ. 3,00,000లు, వీరపనాయిని పల్లె మండలం లోని గోగుల భార్గవి, రూ. 62,292 లు, కమలాపురం మండలంలోని చెన్నం రామసుబ్బమ్మ కు, 45,295 వేల రూపాయలు, మరియు చింతకొమ్మదిన్నె మండలంలోని గుర్రంపాటి రామసుబ్బమ్మ కు రూ. 20,524లు, బోపూరి నవీనకు (ఎల్ఓసి) రూ. 2,50,000లు కమలాపురం నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద14,09,569, లక్షల రూపాయల చెక్కులను అందజేశారు, ఈ కార్యక్రమంలో వల్లూరు మండల టీడీపీ అధ్యక్షులు లేబాక నాగేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పురుగుమందులు పిచికారి చేసేటప్పుడు జాగ్రత్తలు అవసరం.

## ప్రమాదవశాత్తు విష ప్రభావం కలిగితే డాక్టరును సంప్రదించండి

## ఇన్సెక్టిసైడ్ (ఇండియా)లిమిటెడ్ ఏరియా మేనేజర్ ఆర్ సురేష్ బాబు




మైదుకూరు, మేజర్‌న్యూస్: మైదుకూరు మండలం లోని గంగాయ పల్లె గ్రామం నందు ఇన్సెక్టిసైడ్ (ఇండియా) లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు (ప్రొడక్ట్స్ స్టేవార్డ్స్ సిప్‌డే నిర్వహించి నారు. ఈ సందర్భంగా రైతులు పురుగు మందులు వాడు సమయంలో మరియు వేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు తెలియజేయడం జరిగినది. రక్షణ కల్పించే వస్త్రాలను ధరించడం గాలి వీచే దశలోనే పిచికారి చేయాలి పిచికారి చేసేటప్పుడు తినకండి త్రాగకండి ప్రమాదవశాత్తు విష ప్రభావం కలిగితే ప్రాథమిక చికిత్స చేసే డాక్టర్ను సంప్రదించాలని సూచించారు.ఇన్సెక్టిసైడ్ (ఇండియా)లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు రైతులకు అవగాహన సదస్సు ద్వారా పెద్ద ఎత్తున అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతు సోదరులు, కంపెనీ ప్రతినిధులు, ఏరియా మేనేజర్ ఆర్ సురేష్ బాబు, మైదుకూరు సేల్స్ ఆఫీసర్ డి.నరసయ్య, కడప డిస్ట్రిక్ట్ స్టాప్ ప్రతినిధులు, గ్రామ ప్రజలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హిందూ హృదయ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్



నందలూరు, మేజర్‌న్యూస్ : చత్రపతి శివాజీ మహారాజ్ గారి జయంతిని పురస్కరించుకొని నందలూరులో నాగిరెడ్డిపల్లి నుండి బస్టాండ్ సర్కిల్ వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం ఆర్ అండ్ బి బంగ్లా దగ్గర చత్రపతి శివాజీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు జనసేన జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ రాజు మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ స్థానిక నాయకులు పోతురాజు మస్తానయ్య హిమగిరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మొగల్ సామ్రాజ్యాన్ని పైన పోరాడిన మరాఠా యోధుడు ఆనాడు మొత్తం హిందూ సమాజం పైన జరుగుతున్న దాడులను ఎదుర్కొని మొగల సామ్రాజ్యాన్ని పోగొట్టువేలతో ప్రకలించి హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప వ్యక్తి అటువంటి వ్యక్తి యొక్క జయంతిని ప్రతి ఒక్కరు ఘనంగా జరుపుకోవడం మంచి పరిణామం వారు చూపిన బాటలో అందరూ నడవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జై భవాని వీర శివాజీ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

# నిర్ణీత ధరలలో సరుకులు పంపిణీ చేయాలి



కలికిరి మేజర్ న్యూస్ : నిర్ణీత ధరలలో ఎండియూ ఆపరేటర్లు కార్డుదారులకు సరుకులు పంపిణీ చేయాలని కలికిరి మండల సి ఎస్ డి టి విజయకుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం నందు డీలర్లకు సమావేశం ఏర్పాటు చేసి ఎండియూ ఆపరేటర్లు రేషన్ కార్డ్ దారులతో ఆప్యాయంగా మర్యాదపూర్వకంగా మాట్లాడి రేషన్ సరుకులు పంపిణీ చేయాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మించిసరుకులు అమ్మకూడదని అలా నిర్ణీత ధరలకు మించి అమ్మితే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎండియూ ఆపరేటర్లకు సూచించారు. రేషన్ డీలర్లు ఎండియు ఆపరేటర్లు సమయపాలనలో సరుకులు పంపిణీ చేయాలని, సరుకుల ధరల వివరాల బోర్డును ఎండియు ఆపరేటర్లు కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ డి టి విజయ్ కుమార్ రెడ్డి, రేషన్ డీలర్లు మరియు ఎండియు ఆపరేటర్లు పాల్గొన్నారు.

# రేడియన్స్ పాఠశాల నుండి మరో ఆణిముత్యం



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: రేడియన్స్ హై స్కూల్‌లో ఎల్కేజీ నుండి పదవ తరగతి వరకు చదివిన యం. అష్వాక్ కడప రిమ్స్ కాలేజీలో ఎంబీ బీఎస్ సీటు సంపాదించి 2025 సంవత్స రానికి మంచి మార్కులతో (ఫస్ట్ ర్యాంక్) ఎంబీబీఎస్ డిగ్రీ పూర్తి చేశాడు. ఒకటవ తరగతి నుంచి మంచి క్రమశిక్షణతో చదివి ఎంబీబీఎస్ పూర్తి చేయడంతో రేడియన్స్ పాఠశాల యాజమాన్యం సంతోషం వ్యక్తం చేశారు. అలాగే యం.అష్వాక్ తల్లితండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# స్కూల్ విద్యార్థులకు కంటి అద్దాల పంపిణి

పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :నందిమండలం ప్రాథమిక ఆరోగ్య పరిధిలోని నంది మండలం జడ్ పి హై స్కూల్ మరియు జి. సి పల్లి జెడ్ పి హై స్కూల్ నందు డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ద్రుష్టి లోపము ఉన్న 44 మంది పిల్లలకు అద్దాలు పంపిణి చేయడము జరిగినది దృష్టిలోపంకు ముఖ్య కారణం సరైన పౌష్టికహారం తీసుకోక పోవడము, మొబైల్ ఎక్కువ చూడడము వల్ల కంటికి వత్తిడి జరిగి దృష్టి లోపము ఏర్పడుతుందని విటమిన్ -ఏ ఎక్కువ ఉన్న ఆకుకూరలు, క్యారెట్, బొప్పాయి, గుమ్మడి, చేపలు తీసుకోవడం వల్ల దృష్టిలో పము నీవారించ వచ్చు. ముగ్గురి పిల్లలకు ఆపరేషన్ కోఱకు ఎల్. వి. ప్రసాద్ హాస్పిటల్‌కు రెఫెర్ చేయడము జరిగినది ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ డి. రవికుమార్, హెడ్ మాస్టర్ వెంకట సుబ్బయ్య, ఎంపీహెచ్ ఇ.ఓ రామ ప్రతాప్, పీహెచ్ ఎన్ మార్గరేట్ గారు ఎమ్ పి హెచ్ ఎస్ రవీంద్రనాథ్ సిహెచ్‌ఓలు మహేశ్వరీ, శిరీష, ఆశాలు హరిత, మేరమ్మ పాల్గొన్నారు.

## ఎఫ్ఎల్ఎన్ జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమం



**చిట్వేలి మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలంఎఫ్ ఎల్ ఎన్ జ్ఞాన జ్యోతి 120 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం మండల స్థాయిలో ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలచిట్వేల్‌నందుమండలవిద్యాశాఖ అధికారి శ్రీ కోదండ నాయుడు ఆధ్వర్యంలోప్రారంభమైనది. ఈ శిక్షణా కార్యక్రమం ప్రారంభిస్తూ మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ అంగన్వాడి ఉపాధ్యాయులు అందరూ ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఇక్కడ నేర్చుకున్న, శిక్షణ తీసుకున్న అంశాలను మీ మీ అంగన్వాడి కేంద్రాలలో మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లల యొక్క సమగ్ర అభివృద్ధికి ఆటలు పాటలుకృత్యాల ద్వారా పాటుపడాలని చెప్పారు ఈ కార్యక్రమంలో సిడి పిఓ నిర్మలజ్యోతిజడ్పీహెచ్ఎస్‌హెడ్మాస్టర్ ఏబీఎన్ ప్రసాద్ పాల్గొన్నారు డిఆర్పిలుగాఉపాధ్యాయులుశ్రీహరిరావు,ఓబుల్ రెడ్డి, సురేంద్ర అంగన్వాడి సూపర్వైజర్లు రాజేశ్వరి వసంత వసుంధర అమ్మ సురేఖ పాల్గొన్నారు.

## వెలుగు పాఠశాలను సందర్శించిన రిషి వ్యాలీ అధ్యాపకులు,విద్యార్థులు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్** : అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు ప్రత్యేక పాఠశాల మరియు వృద్ధాశ్రమాన్ని మదనపల్లె సమీపంలో గల రిషివ్యాలీ పాఠశాల ఫ్యాకల్టీస్ 8వ తరగతి విద్యార్థులు బుధ వారం విచ్చేసి దివ్యాంగులను వృద్ధులను ప్రేమతో పలకరిం చారు.తరువాత వెలుగు ప్రత్యేక పాఠశాల దివ్యాంగుల ప్రతి తరగతి గదులను పరిశీలించి ,దివ్యాంగులు తయారు చేసిన పేపర్ క్విల్లింగ్ గ్రీటింగ్ కార్డ్స్,పేపర్ కవర్స్,అగర్బత్తి,మొదలగు చేతివృత్తుల నందు వారు తయారు చేసిన వాటిని చూసి ఎంతో సంతోషించి వారిని ప్రసంశిం చారు. అదేవిదంగా రిషి వ్యాలీ విద్యార్థులు ఈ పేపర్ క్విల్లింగ్ గ్రీటింగ్ కార్డ్స్ యొక్క తయారీ విధానం దివ్యాంగుల ద్వారా తెలుసుకొని వారితో కలిసి తయారు చేశారు.అనంతరం రిషి వ్యాలీ పాఠశాల ఫ్యాకల్టీస్ మాట్లా డుతూ మేము ప్రతి బుధవారం మా విద్యార్థులను తీసుకొని వెలుగు సం స్థకు రావడం మాకెంతో ఆనందంగాఉందనీ,దివ్యాంగులైనవారికీ ఇంతటి నైపుణ్యాన్ని, సే వల ను అందిస్తున్నవెలుగుసంస్థయాజమాన్యాన్ని,సిబ్బంది ప్రశంసించారు.

## సివిల్ సప్లయ్స్ హమాలీ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలి

### – సివిల్ సప్లయ్స్ పాయింట్ వద్ద నిరసన

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్** : సివిల్ సప్లయ్స్ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు బుధవారం మదనపల్లి సివిల్ సప్లయ్స్ పాయింట్ దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల,పట్టణ ఉపాధ్యక్షులు కామకోటి వాసులు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం 2024 జనవరిన రిలీజ్ చేసిన జీవోను వెంటనే అమలు చేయాలని,అదేవిధంగా కార్మికులకి ఒకటి రెండు తేదీల్లోనే జీతాలు జమ చేయవలసిందిగా డిఎంకి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.కార్మికులకు ఉపయోగపడే జీవోని వెంటనే రిలీజ్ చేయకపోతే కార్మికులు అం దరితో కలిసి ధర్నా కార్యక్రమాలు చేపడతా మని హెచ్చరిస్తున్నామన్నారు.సివిల్ సప్లయ్స్ కార్మికులందరికీ ఏఐటియుసి ఎర్రజెండా ముందు ఉంటుం దని తెలియజేస్తున్నా మన్నారు.ఈ కార్యక్ర మంలో సివిల్ సప్లయ్స్ నాయకులు అయూబ్,వీరాంజనేయులు,దిలీప్ కుమార్,రఫీ,ముబారక్ సివిల్ సప్లయ్స్ కార్మికులు పాల్గొన్నారు.



## కస్తూరి వర్షా విశ్వనాథ్ 2025 సంవత్సరానికి వ్యవస్థాపక చైర్‌పర్సన్‌గా,మిస్టర్ డి నితిన్ కో–చైర్‌గా నియామకం

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : సిఐఐ తన యువ భారతీయుల అధ్యాయాన్ని తిరుపతిలో ప్రారంభిం చింది ,తిరుపతిలో సీఐఐ యంగ్ ఇండియన్స్ చాప్టర్ ను ప్రారంభించింది.వర్షా ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ బిజినెస్ డెవలప్మెంట్ అండ్ ఆపరేషన్స్ డైరెక్టర్ కస్తూరి వర్షా విశ్వనాథ్ 2025 సంవత్సరానికి చైర్ పర్సన్‌గా నియమితులయ్యారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు కుమార్తె , కస్తూరి వర్షా విశ్వనాథ్ 2025 సంవత్సరానికి వ్యవస్థాపక చైర్ పర్సన్‌గా ,మిస్టర్ డి నితిన్ కో–చైర్‌గా నియమి తులయ్యారు.తిరుపతిలో సీఐఐ యంగ్ ఇండియన్స్ చాప్టర్ ను ప్రారంభించింది, వర్షా ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ బిజినెస్ డెవలప్మెంట్ అండ్ ఆపరేషన్స్



డైరెక్టర్‌కస్తూరివర్షా విశ్వనాథ్ 2025 సంవత్సరానికి చైర్‌పర్సన్‌గానియమితులయ్యారు. వెల్లూరు ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి మెకానికల్ ఇంజి నీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీ, మిచిగాన్‌లోని వేన్ స్టేట్ యూని వర్సిటీ నుంచి ఇండస్ట్రియల్ అండ్ సిస్టమ్స్ ఇంజినీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రీ పొందారు. ఆమె రాయలసీమ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు కర్ణాటక లోని ప్రాంతాలలో రైతులు మరియు సంఘాలతో సన్నిహితంగా పనిచేస్తుంది. తిరుపతికి చెందిన సీఐఐ – ఐడబ్ల్యూఎన్ ఆంధ్రప్రదేశ్ చాప్టర్ లో క్రియాశీలక సభ్యురాలు కూడా.అమర రాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జయదేవ్ గల్లా తన ముఖ్య అతిథి ప్రసంగంలో యువతను కలలు కనాలని కోరారు: ఆవిష్కరణలు, సుస్థిరత మరియు సమ్మిళిత వృద్ధికి నాయకత్వం వహించే తిరుపతిని ఆయన విజన్ చేశారు. యువత ధైర్యంగా వ్యవహరించాలని, రిస్క్ తీసుకోవాలని, సంప్రదాయాలను సవాలు చేయాలని, మీ నగరానికి, దేశానికి అవసరమైన మార్పును తీసుకురావాలని ఆయన కోరారు.

## మార్చి 6న ఛలో విజయవాడ జయప్రదం చేయండి



### ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు శ్రీనివాసులు, సురేష్ కుమార్

**రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్** : మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో నెలకొన్న మున్సిపల్ వర్కర్స్ సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని మార్చి 6న చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు శ్రీనివాసులు,సురేష్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూమున్సిపల్‌ఉద్యోగకార్మికుల వేతనాల చెల్లింపు, పనులఅప్పగింత,నిర్వహణ,సాంఘిక భద్రత మున్సి పల్ శాఖకే పూర్తి బాధ్యతలు ఉండాలని, ప్రైవేట్ కంపెనీలకు, ఏజన్సీలకు అప్పజెప్ప కూడదని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు అవుతున్నా ఇంతవరకు మున్సిపల్ కార్మికుల సమస్యలు ఏ ఒక్కటి పరిష్కరిం చలేదన్నారు. కార్మికులకు వేతనాలు ఇచ్చే బాధ్యత పూర్తిగా మున్సిపల్ శాఖ తీసుకోవాలని కోరారు. అనంతరం సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్య దర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ నగరాల్లో, పట్టణా ల్లో జనాభా పెరిగిందని కార్మికుల సంఖ్య గత 15 సంవత్సరాల నుండి అలానే ఉందన్నారు. రాయ చోటి పట్టణ జనాభా ప్రాతిపదికన కార్మికులను పెంచాలన్నారు. పర్మినెంట్ కార్మికులకు మూడేళ్ళ గా పెండింగ్లో నున్న సరెండర్ లీవ్స్ ఎన్కాష్మెంట్, మూడు డీఏలు సత్వరం విడుదల చేయాలన్నారు. రెగ్యులర్ ఉద్యోగ, కార్మికుల మాదిరిగా ఔట్సోర్సింగ్ ఉద్యోగ, కార్మికుల రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలనే వాటిపై ఫిబ్రవరి 17న అనంతపురంకమిషనర్లకుఫిబ్రవరి 19న ఎమ్మెల్యే లకు వినతిపత్రాలు అందజేస్తామన్నారు. ఫిబ్రవరి 21న మస్తర్ల వద్ద నిరసన తెలియజేసి, ఫిబ్రవరి 24నమున్సిపల్‌కార్యాలయాలఎదుట ధర్నా నిర్వహి ంచి, ఫిబ్రవరి 28న రౌండ్ టేబుల్ సమావేశాలు, మార్చి 3న కలెక్టరేట్ ఎదుట ఆందోళనలు చివరగా మార్చి6నఛలోవిజయవాడ కార్యక్రమాలు నిర్వహిస్తా మని కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాయచోటి ప్రధాన కార్యదర్శి .కేశవరావు హరి ప్రసాద్. వెంకటేష్. కృష్ణయ్య. తదితరులు పాల్గొన్నారు.

## మామిడి రైతులు పెట్టుకున్న ఆశలు ఈ ఏడాదైనా తీరేనా?

### గత రెండు సంవత్సరాలుగా అప్పుల ఊబిలో మామిడి రైతులు

**రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలుగా మామిడి రైతులు పూర్తిస్థాయిలో అప్పులకే అంకితమైనారు. అయితే ఇటీవల మామిడి రైతులకు పూతతో కొంత ఆనందాన్ని ఇస్తున్నదని కోడూరు రైతులు ఆనందంలో ఉన్నారు. ముఖ్యంగా రైల్వే కోడూరు మామిడి రైతులు విస్తారంగా మామిడి పూతపై ఆశలు పెట్టుకొని ఉన్నారు. వర్షా బావ పరిస్థితుల ద్వారా మామిడి పంట ఈ దఫా అప్పుల నుండి బయట పడతామని ఆశలు చిగురి స్తున్నాయి. ఎక్కువ శాతం మామిడి రైతులు భారీగా కాపు ను చూసి గంపడాశలతో క్రిమిసం హారక మందులను వేసి పూతను కాపాడుకునేందుకు ఎవరి ప్రయత్నాలు వారు ముమ్మ రంగా చేసు కొంటు న్నారు. రెండు సంవత్సరాల క్రితం పూతను చూసి ఎంతోమంది రైతులు అప్పులు చేసి మరి ఎవరికి వారిగా పంటపై ఆశలు పెట్టుకొని వ్యవసాయాన్ని సాగు చేయగా ఎట్టకేలకు అకాల వర్షం పడడంతో రైతులు పెట్టుకున్న ఆశలు అడియాశలుగా మిగిలాయి. పూతను చూస్తానే రైతులు ఎంతైనా ఖర్చుపెట్టి ఈ దఫా మామిడి పంటను దక్కించుకోవాలని తపన రైల్వే కోడూరు రైతన్నల్లో ఉంది. పాడి పంటలకు ప్రసిద్ధిగాంచిన రైల్వే కోడూరు రైతులు ఈ దఫా మామిడి పూత పై ఎన్నో ఊహ గానాలతో



పంటను, కాపును రెండింటిని కాపాడాలని దృఢ నిశ్చయ ముతో రైతులు అహర్నిషలు మామిడ పంటపై ఆధారపడి మామిడి రైతులు కోటి ఆశలుతో ఉన్నారు.ఏది ఏమైనాప్పటికీ రెండు సంవత్సరాలుగా పడిన అప్పుల భారీ నుండి ఈ దఫా నైనా మామిడి రైతులు రెండు సంవత్సరాల క్రితం చేసుకున్న అప్పులు ఈ దఫా నైనా గట్టెక్కుతామని ఎవరికి వారి మదిలో దృఢంగా ఆశయాన్ని సాధించాలని మామిడి రైతులు కోరికలతోఅన్నారు.ఏది ఏమైనాప్పటికీ రైల్వే కోడూరు నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో మామిడి పంటపై వ్యవసాయ రైతులు ఆశలు పెట్టుకున్న సందర్భంలో ప్రకృతి రైతులు వైపు చూస్తుందో లేక ప్రకృతి విలయాన్ని చూపిస్తుందో వేచి చూడాల్సిందే.

## ఏపీఎఫ్ఆర్ పోర్టల్‌లో రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

### – మండల వ్యవసాయ అధికారి నాగప్రసాద్ సూచన



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టాదారు పాసుపుస్తకాలు కలిగిన రైతుల వ్యవసాయశాఖ ద్వారా ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రీ అనే పోర్టల్ నందు వివరాలు నమోదు చేసు కోవాలని మండల వ్యవసాయ అధికారి నాగప్రసాద్ తెలిపారు.బుధవారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయానికి పెద్దఎత్తున రైతులు తరలి వచ్చారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి నాగప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 4వేల మందికిపైగా పోర్టల్ నందు వివరాలు నమోదు చేసుకున్నారని తెలిపారు.దీంతో రైతులకు 11 అంకెలు గల ప్రత్యేక గుర్తింపు సంఖ్య జారీ చేయబడుతుందన్నారు.ఈ గుర్తింపు సంఖ్య ద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు కోసం అమలు చేసే వివిధ సంక్షేమ పథకాలు,పీఎం కిసాన్,ప్రభుత్వ రాయితీలు, ఎరువులు, విత్తనాలు, సూక్ష్మసేద్యం, రైతురుణాల మంజూరుకు అనుసంధానం చేయ బడుతుందన్నారు.కావున రైతులు తమకు సంబంధించిన 1బి,ఆధార్ కార్డు,బ్యాంక్ ఖాతా, రేషన్ కార్డు ఆధార్ అనుసంధానం కలిగిన మొబైల్ ఫోనుతో సహా వారి రైతు సేవా కేంద్రం సిబ్బందిని వెంటనే సంప్రదించాలని తెలిపారు.ఈ రిజిస్ట్రేషన్ కొరకు రైతు స్వయంగా వచ్చి ఆధార్ ఈకెవైసి ద్వారా నమోదు చేసుకోవలసి ఉంటుందన్నారు.ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు.

# మిట్స్ కళాశాలలో సుస్థిరమైన ఇంధన ఎంపికలపై అవగాహన కార్యక్రమం




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లోని రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగం వారు సుస్థిరమైన ఇంధన ఎంపికలు మరియు కెరీర్ ఎంపికలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ మరియు ఫ్యాకల్టీ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ పి.ముత్తుకుమార్,ఇండియన్ ఇనిట్యూట్ అఫ్ టెక్నాలజీ (ఐఐటి) తిరుపతి మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం రిసోర్స్ పర్సన్‌గా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థిరమైన ఇంధన పరిష్కారాలపై విలువైన అంతర్దృష్టులను అందించారు.పర్యావరణ అనుకూల భవిష్యత్తును రూపొందించడంలో సౌర,పవన మరియు బయో ఎనర్జీ వంటి పున రుత్పాదక ఇంధన వనరుల ప్రాముఖ్యతను ఆయన విద్యార్థులకు వివరించారు.ఇంధన రంగంలో అభివృద్ధి చెందుతున్న కెరీర్ అవకాశాలను కూడా ఆయన హైలైట్ చేశారు.ఈ అభివృద్ధి చెందుతున్న డొమైన్‌లో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలు నైపుణ్యంపై విద్యార్థులకు మార్గనిర్దేశ ˘మన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు,స్థిరమైన శక్తిలో పరిశోధన మార్గాలు మరియు పరిశ్రమ ధోరణులపై చర్చలను ప్రోత్సహించారు.ప్రపంచ పర్యావరణ సవాళ్లను పరిష్కరించడంలో స్థిరమైన శక్తి యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. సౌర,పవన,బయో-ఎనర్జీ మరియు హైడ్రోజన్ ఆధారిత శక్తితో సహా వివిధ పునరుత్పాదక ఇంధన వనరులను ఆయన హైలైట్ చేశారు.సాంప్రదాయ శిలాజ ఇంధనాలను భర్తీ చేయడానికి మరియు కార్బన్ పాదముద్రలను తగ్గించడానికి వాటి సామర్థ్యాన్ని నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,డీన్ ఆర్ అండ్ డి డాక్టర్ తులసీరామ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పరాక్రమం,వీరత్వానికి నిలువెత్తు రూపం ఛత్రపతి శివాజీ

- జయంతి వేళ కొనియాడిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** భారతదేశ చరిత్రలో గొప్ప యోధులు, సువర్ణాక్షరాలతో లిఖించబడిన పేర్లలో ఛత్రపతి శివాజీ పేరుకు ఎంతో ప్రత్యేకత ఉందని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా కితాబునిచ్చారు. మరాఠా సంఘం ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను బుధవారం మార్వారి వీధిలో ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జహా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఇందులో చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివాజీ పేరు వింటే శత్రువులు వణికిపోయేవారన్నారు. చిన్న తనంలోనే మొఘలుల దాడులలో హిందూ మతం అంతరించిపోతుందని,వారితో యుద్ధంలో ఓడిపోయి అందరూ చేతులెత్తేసిన వేళ శివాజీ మహారాజు మండే నిప్పు కణికలా దూసుకొచ్చాడని కొనియాడారు.మొగల్ రాజులతో ఎంతో వీరోచితంగా పోరాడాడు.అందుకే హిందూమతాన్ని కాపాడిన ఘనత ఒక్క మరాఠా మహారాజు శివాజీకే దక్కుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.అందుకే ఆ యోధుడి జన్మదినోత్సవాన్ని భారతదేశ వ్యాప్తంగా ఒక వేడుకలా జరుపుకుంటారని, ముఖ్యంగా మహారాష్ట్రలో ఒక పండుగలా నిర్వహిస్తారని గుర్తు చేశారు. 1674లో శివాజీకి చక్రవర్తిగా పట్టాభిషేకం జరిగిం దని,అష్ట ప్రధానులు అనే మంత్రి వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజారంజక పాలన అందించారని,తన పాలనలో అన్నిమతాల వారికి సమప్రాధాన్యతనిచ్చి లౌకితత్వానికి సరైన నిర్వచనం చెప్పారన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పచ్చిపాల రామకృష్ణ ఆచారి,కమలామర్రి కృష్ణ,తమ్మిశెట్టి రామకృష్ణ,జనసేన దారం అనిత,మరాఠా సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా శ్రీమూల మారెమ్మ విగ్రహ ప్రతిష్ట

- హాజరైన జనసేన ఇంఛార్జి పోతుల సాయినాథ్



**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** మండలంలోని దేవులచెరువు పంచాయతీ,పాయలవానిపెంట నందు బుధవారం శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారి మూల విగ్రహ ప్రతిష్ట,మహా కుంభాభిషేక మహొత్సవం అత్యంత వైభవంగా జరిగింది. దేవుల చెరువు గ్రామస్తుల ఆహ్వానం మేరకు తంబళ్లపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ జనసేన నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.ఇందులో భాగంగా పోతుల సాయి నాథ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహి ంచి,తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి మూలవిగ్రహ ప్రతిష్ట,మహా కుంభాభిషేకంఎంతోఅద్భుతంగా జరిగిందని తెలిపారు.అమ్మవారిచల్లనిఆశీస్సులు,కృపాకటాక్షాలతో ప్రజలుసుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా నియో జకవర్గంలో ఆలయాల అభివృద్ధి,నిర్మాణాలకు తనవంతు సహాయ,సహకారాలు అందిస్తానని ఆయన స్పష్టం చేశారు.

# బి.కొత్తకోటలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

- హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను బుధవారం పట్టణంలోని జ్యోతి బస్టాండ్ వద్ద ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాజీ పేరు వింటే శత్రువులు వణికిపోయేవారన్నారు.చిన్నతనంలోనే మొఘలుల దాడులలో హిందూ మతం అంతరించి పోతుందని, వారితో యుద్ధంలో ఓడిపోయి అందరూ చేతులెత్తేసిన వేళ శివాజీ మహారాజు మండే నిప్పు కణికలా దూసుకొచ్చాడని కొనియాడారు.మొగల్ రాజులతో ఎంతో వీరోచితంగా పోరాడాడు. అందుకే హిందూమతాన్ని కాపాడిన ఘనత ఒక్క మరాఠా మహారాజు శివాజీకే దక్కుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.అందుకే ఆ యోధుడి జన్మదినోత్సవాన్ని భారతదేశ వ్యాప్తంగా ఒక వేడుకలా జరుపుకుంటారని,ముఖ్యంగా మహారాష్ట్రలో ఒక పండుగలా నిర్వహిస్తారని గుర్తు చేశారు.1674లో శివాజీకి చక్రవర్తిగా పట్టాభిషేకం జరిగిందని,అష్ట ప్రధానులు అనే మంత్రి వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజారంజక పాలన అందించారని,తన పాలనలో అన్నిమతాల వారికి సమప్రాధాన్యతనిచ్చిలౌకితత్వానికి సరైన నిర్వచనం చెప్పారన్నారు.అనంతరం హిందు హిందూ ఐక్యవేదికసభ్యులచేభారీ బైక్ ర్యాలీ నిర్వహించారు

# నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే

- పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డికి ఘనస్వాగతం పలికిన వైసిపి నాయకులు




**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని కనికలతోపు చెందిన వైసీపి నాయకులు నారాయణ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి తంబళ్లపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డితోపాటు ఎంపీటీసీ ఆనంద రెడ్డి,ఎంపీపీ అనసూయ నారాయణ రెడ్డి,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ఉజ్జయిని సాంబశివ,కన్వీనర్ రేపన చౌడేశ్వర,వైఎస్ఆర్సీపీ నాయకులు పద్మనాభ రెడ్డి,రామిరెడ్డి,భాస్కర్ రెడ్డి, విజయకుమార్ రెడ్డి,రెడ్డి మల్ రెడ్డి,సుబ్బారెడ్డి,కిషోర్ రెడ్డి,సిద్ధారెడ్డి నరేందర్ రెడ్డి,కలదీప్ రెడ్డి మరియు వైఎస్ఆర్సీపీ నాయకులు,కార్యకర్తలు హాజరయ్యారు.ఇందులో భాగంగా ఎమ్మెల్యే వైసీపీ నాయకులు,కార్యకర్తలతో కాసేపు ముచ్చటించి,నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై చర్చించారు. కూటమి నాయకుల బెదిరింపులు,తప్పుడు కేసులకు ఎవరు భయపడవద్దని, అందరికీ అండగా ఉంటానని హామీఇచ్చారు.నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

# కార్పొరేషన్ రుణాలకు ముగిసిన ఇంటర్వ్యూల ప్రక్రియ

- 173 మంది హాజురైనట్లు అధికారులు వెల్లడి



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** నగర పంచాయతీ పరిధిలో కార్పొరేషన్ రుణాలకు సంబంధించిన ఇంటర్వ్యూలు ముగిసినట్లు బి.కొత్తకోట కమిషనర్ జీ.వి.పల్లవి తెలిపారు.ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ నగర పంచాయతీ వ్యాప్తంగా బిసి,కాపు సబ్సిడీ రుణాలకు 43 యూనిట్లు మంజురయ్యా యన్నారు. అందు లో ఎనిమిది యూనిట్లు కాపులకు,బిసిలకు 35 యూనిట్లు కేటాయించారన్నారు.ఇందుకుగాను 293 మంది దరఖాస్తు చేసుకోగా,173 హాజరయ్యారన్నారు.వారికి నగర పంచాయతీ ఆవ రణంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందన్నారు.స్టేట్ బ్యాంక్ ,ఇండియన్ బ్యాంక్,యూనియన్ బ్యాంక్,సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు చేసి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిం చడం జరిగిందని,అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తామని ఆయా బ్యాంకు మేనేజర్లు తెలిపారు.

# గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన వైసిపి నాయకులు

- అంకిశెట్టిపల్లెలో సందడి వాతావరణం

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంకిశెట్టిపల్లెకి చెందిన సర్పంచ్ శరత్ రెడ్డి సోదరుడు అశోక్ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమం బుధవారం అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమానికి తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి,మదనపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఈశ్వర్ నాయక్,దండాల రవిచంద్రా రెడ్డి,కొత్తపల్లి మహేష్ బాబు, చిపిల్లి మల్లికార్జున రెడ్డి తదితరులు హాజరయ్యారు.వైసిపి ప్రముఖ నాయకులు అందరూఒకచోటకలవడంతోసందడివాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ కూటమి పాలనతో సామాన్యులకు ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు.సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో కూటమిసర్కార్‌చేతులెత్తేసిందని విమర్శించారు.కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.వైకాపా అధినేత,మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి సూచనలమేరకు నాయకులు,కార్యకర్తలు నడుచుకొని 2029లో తిరిగి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.





# సరస్వతి విద్యా మందిరంలో ప్రార్ధన కార్యక్రమం





పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందులలోని శ్రీ సరస్వతీ విద్యా మందిరం పాఠశాలకు ప్రార్ధనా కార్యక్రమంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యూ. రాజశేఖర్ ప్రార్ధనలో పాల్గొన్నారు. పి.బి.సి కెనాల్ వాటర్ సిస్టమ్ గురించి పిల్లలకు వివరించి చెప్పారు. ప్రతి ఒక్కరికి ఒక గోల్ అనేది ఉండాలి, ఆ గోల్ చేరుకోవడానికి ఎటువంటి కృషి చేయాలి అని కొన్ని ఉదాహరణలతో పిల్లలకి అవగాహన కలిగించారు. అలాగే శిశువాటిక (నర్సరీ)పిల్లల ప్రదర్శన కూడా చూసి వారి యొక్క చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు వచ్చాయి అని అన్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్ పాఠశాలకు విచ్చేయడం చాలా సంతోషకరమైన విషయము అని కమిటీ సభ్యులు మరియు ప్రధానోపాధ్యాయురాలు జి.వి రాజ్యలక్ష్మి తెలియజేశారు.

# ఆప్కాసు రద్దు. మధ్య దళారీ వద్దు. పర్మినెంట్ చేయాలి : సిఐటియు

జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: జమ్మలమడుగు మున్సిపల్ కమిషనర్ కు సిఐటియు మున్సిపల్ యూనియన్ నాయకులు వినతి పత్రం ఇచ్చారు. టౌన్ సిఐటియు అధ్యక్షులు జి. ఏసుదాస్, కార్యదర్శి ఎస్.శేఖర్,అధ్యక్షులు బి.నాగన్న మాట్లాడుతూ ఆప్కాసును రద్దు చేసి కార్మికులందరినీ ప్రైవేటు ఏజెన్సీలకు అప్పజెప్పాలని కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వ్యతిరేక విధానాలకు ఈరోజు కార్మికులందరూ కూడా ఆప్కాస్ రద్దు. ప్రైవేటు ఏజెన్సీలు వద్దు.పర్మినెంట్ కావాలనే నినాదంతో పారిశుద్ధ కార్మికులంతా ఏకమవుతున్నారని తెలిపారు.కూటమి ప్రభుత్వం కార్మికుల వ్యతిరేక విధానాలు అమలు చేయడం దుర్మార్గం.ఇప్పటికే పారిశుద్ధ కార్మికులకు వస్తున్న జీతాలు సరిపోక నాన్న అవస్థలు పడుతూ బతుకు జీవుడా అని జీవిస్తున్నారు.పుండు మీద కారం చల్లినట్టు కూటమి ప్రభుత్వం ఆప్కాస్ రద్దు అంటూ క్యాబినెట్లో చర్చలు జరిగాయని పత్రికా ప్రకటన రావడంతో కార్మికులు మానసిక శోభకు గురవుతున్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ కార్మికులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే కార్మికుల వ్యతిరేకత సునామీలో కొట్టుకొని పోతాదన్నారు. రాష్ట్రమంతా మున్సిపల్ సెక్షన్లో



ఉన్న కార్మికులంతా ఆవేదనతో ఉన్నారు కాబట్టి. ప్రభుత్వం ఆప్కాస్ రద్దు పట్ల పునరాలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పట్ల మొండిగా వ్యవహరిస్తే తప్పకుండా, ఆప్కాస్ లో ఉన్న 45 వేల మంది మున్సిపల్ కార్మికులు నిరసన బాట పట్టడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు సిఐటియు.మున్సిపల్ రాష్ట్ర కమిటీ నాయకులను చర్చలకు పిలిచి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# నేటి యువత వీర శివాజీ మహారాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

## జనసేన పార్టీ నేత డా.దాసరి రవిశంకర్

వేంపల్లి, మేజర్‌న్యూస్ : వీర శివాజీ మహారాజ్ స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవా లని,జనసేన పార్టీ పులివెం దుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ తెలిపారు బుధవారం రవిశంకర్ ఆద్వర్యంలో స్థానిక వేంపల్లి పట్టణంలోని తన కార్యాలయంలో శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ మర్యాదలు అపారంగా ఉన్న కుటుంబంలో శివాజీ మహారాజ్ జన్మించారని చెప్పారు. చిన్నప్పటి నుంచి శివాజీని ఆయన తల్లి వీరునిగా ఎలా మార్చిందో అందరూ తెలుసుకోవాలని వివరించారు. అంచెలంచెలుగా ఎదిగి అన్ని విద్యలు అవలీలగా నేర్చుకుని రాటుదేలి రాజుగా, మహారాజుగా పట్టాభిషేకం పొందే సమయంలో కొంత మంది వ్యతిరేకుల వల్ల రాజ్యాధిపతిగా, క్షేత్ర పతిగా పట్టాభిషేకానికి నోచుకో లేదని చెప్పారు. భారత దేశంలో మరాఠా సామ్రాజ్యం నెలకొల్పి మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన ధీరుడని కొనియాడారు.భరత మాత ముద్దు బిడ్డగా స్త్రీలను గౌరవిస్తూ, హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు శివాజీ మహారాజ్ అని పేర్కొన్నారు. ఆ తర్వాత జరిగిన పంచాయతీలు, పరిణామాలతో



పట్టాభిషేకం మహా ఘట్టాన్ని పూర్తి చేసుకుని అధ్భుతమైన, పరిపాలన చేసి అనతి కాలంలోనే ప్రజలందరీ మన్ననలు పొంది చరిత్ర పుటల్లో నిలిచిన మహనీయుడు చత్రపతి శివాజి అని కొనియాడారు.శివాజీ స్ఫూర్తిని నేటి తరం యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు లక్ష్మణా రెడ్డి, సాంబశివారెడ్డి, చెన్న క్రిష్ణా రెడ్డి,రామాంజులు, బాబు తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ రుణాల ఇంటర్వ్యూలు పూర్తి : నగర కమీషనర్ పగడాల జగన్నాథం

కమలాపురం మేజర్‌న్యూస్: కమలాపురం నగర గ్రామపంచాయతీ నందు బుధవారం జరిగిన బిసి కార్పొరేషన్ లోన్ల ఇంటర్వ్యూలకు 85 మంది హాజరైనట్లు నగర కమిషనర్ పి .జగన్నాథం తెలిపారు. మొత్తం 125 మంది దరఖాస్తు చేసుకో గా వారిలో 85 మంది హాజరై తమ సర్టిఫికెట్లు, కుల, ఆదాయ, నివాస, విద్య, బ్యాంకు , ఆధార్ కార్డు ,రేషన్ కార్డు మొదలగు అవసరమైనటువంటి సర్టిఫికెట్లను సమర్పించారు. కమలాపురం లోని, ఎస్ బి ఐ, ఏపీజీబీ బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ,ప్రతినిధులు పాల్గొన్నారు.



# తుమ్మల మహేశ్వరరెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా దివ్యాంగులకు అన్నదానం



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల మండలం ఆర్.తుమ్మల పల్లె గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి దివంగత తుమ్మలమహేశ్వర రెడ్డి రెండవవర్ధంతిని పురస్కరించుకొని, వారికుటుంబ సభ్యులు వికలాంగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పులివెందుల పట్టణం ముద్దనూరు రోడ్డులోని పవర్ ట్రాక్ ట్రాక్టర్ షోరూమ్ లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆయన కుటుంబసభ్యులు మహేశ్వరరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళి అర్పించి, ఆయన పవిత్రఆత్మకు శాంతిచేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయన కుమారుడు తుమ్మల హేమంత్ కుమార్ రెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వికలాంగులకు అన్నదానం నిర్వహించిన తుమ్మల కుటుంబసభ్యులకు వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి వెంకటసుబ్బయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# అట్టహాసంగా ట్రిపుల్ ఐటిలో క్రీడా సమావేశం

## డైరెక్టర్ కుమారస్వామి గుప్తా



వేంపల్లి, మేజర్‌న్యూస్: ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో లో అకడమిక్ సంవత్సరం 2024-2025 వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా ఆర్కే వ్యాలీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి టోర్నీ నీ ప్రారంబించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలతో క్రమశిక్షణ నైపుణ్యాన్ని పెంపొందించుకోవచ్చునీ విద్యార్ధులకు సూచించారు.ఈ కార్యక్రమం లో పరిపాలన అధికారి పెనుగొండ రవికుమార్,డీన్ రమేష్, డిడబ్ల్యూఎస్ కోఆర్డినేటర్ వెంకటేష్ ఫిజికల్ డైరెక్టర్లు పివి రమణారెడ్డి వి బాలయ్యా శంషాద్ బేగం లు పాల్గొని క్రీడా పోటీలు ప్రారంభించారు.

# ఫ్రూట్ జ్యూస్ సెంటర్‌ను ప్రారంభించిన డీఎస్పీ



జమ్మలమడుగు మేజర్‌న్యూస్: జమ్మలమడుగు మున్సిపాలిటీలోని ప్రొద్దుటూరు రోడ్డు లో హంగ్రీ బర్డ్స్ నూతన ఫ్రూట్ జ్యూస్ సెంటర్ ను జమ్మలమడుగు డీఎస్పీ వేంకటేశ్వర రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా జమ్మలమడుగు డీఎస్పీ వేంకటేశ్వర రావు మాట్లాడుతూ ముందుగా హంగ్రీ బర్డ్స్ ఫ్రూట్ జ్యూస్ సెంటర్ ఓనర్ జగన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. యువత పట్టుదలతో సాధించాలనే తపన వుండాలని అన్నారు.చెడు మార్గాల వైపు వెళ్లకుండా అభివృద్ధి కోసం ఇటువంటి షాప్సులు పెట్టుకొని అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. పట్టణంలో ప్రజల మన్ననలు పొందాలని భవిష్యత్ వ్యాపార అభివృద్ధి జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల.శివకుమార్,జ్యూస్ పాయింట్ ఓనర్ జగన్,సురేంద్ర చారిటబుల్ ట్రస్ట్ సీఈవో చింతకుంట సురేంద్ర, యువ బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

## డా దాసరి సుధ, ఎమ్మెల్సీ డి.సి గోవింద రెడ్డి



గోపవరం, మేజర్‌న్యూస్: ఈ రోజు గోపవరం మండలం రాచాయపేట గ్రామంకు చెందిన మాజీ యం.పి.టి.సి పార్లపల్లె సాంబశివ రెడ్డి గారి కుమారుని వివాహ వేడుకలకు హాజరై నూతన వధూ వరులని ఆశీర్వదించడం జరిగింది. తర్వాత బద్వేల్ మున్సిపాలిటీ పరిధి లో రాజు గారి వీధి లోని శ్రీ సీతారామ ఆంజనేయ 12 వ వార్షికోత్సవంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.పై కార్యక్రమాల్లో నియోజకవర్గ బూత్ కమిటీల అధ్యక్షుడు రమణా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, రాష్ట్ర పార్టీ సగర విభాగం అధ్యక్షులు శీనయ్య, మున్సిపాలిటీ అధ్యక్షులు సుందర రామిరెడ్డి, మండల కన్వీనర్లు రవి చంద్ర రెడ్డి, మల్లేశ్వర రెడ్డి, మాజీ జడ్.పి.టి.సి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీరాములు, జడ్.పి.టి.సి పోలి రెడ్డి, బ్రహ్మనపల్లి సర్పంచ్ లక్ష్మి దేవి, పార్టీ ఆర్గనైజేషన్ సెక్రటరీ హరికృష్ణ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట సుబ్బారెడ్డి, చెన్నక్రష్ణా రెడ్డి, పుల్లయ్య ఇతర ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్వ్యూలకు 386 మంది అభ్యర్థులు హాజరు

## ఎంపీడీవో రమణారెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండల పరిధిలో బీసీ కార్పొరేషన్ లో రాయితీ రుణాల కోసం దరఖాస్తు చేసిన అభ్యర్థులు బుధవారం 386 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారని ఎంపీడీవో రమణారెడ్డి తెలిపారు. బిసి, ఈ బీసీ అభ్యర్థులు 610 మంది రాయితీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నారని, వీరికి బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది మరియు ఆయా బ్యాంకు మేనేజర్లు సర్టిఫికెట్లను పరిశీలించి ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలోని 11 పంచాయతీలకు సంబంధించి అభ్యర్థులు హాజరయ్యారు.జాబితాను పరిశీలించిన అనంతరం ఉన్నతాధికారులకు పంపిస్తామని ఎంపీడీవో రమణారెడ్డి చెప్పారు. అలాగే గురువారం మండలంలోని గానుగపెంట, ఎస్వి రామాపురం, టేకూరుపేట, తిమ్మారెడ్డి పల్లె, చిన్న యరసాల, , కవలకుంట్ల పంచాయతీ పరిధిలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో తెలిపారు.

# పొలం పిలుస్తోంది పథకాలపై అవగాహన



ముద్దనూరు మేజర్‌న్యూస్: ముదునూరు మండలంలోని చెన్నారెడ్డి పల్లె గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలపై రైతు లకు అవగాహన కల్పించినట్లు ముద్దనూరు వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ముద్దనూరు మండలం లోని చెన్నారెడ్డి పల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమములో పాల్గొని వ్యవసాయ శాఖ పథకాల గురించి అవగాహన కల్పించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతు రిజిస్ట్రీ గురించి, పియం కిసాన్ పథకం గురించి, పంట నమోదు, మరియు ఈ కేవైసి గురించి రైతులతో మాట్లాడి అవగాహన కల్పించినట్లు తెలిపారు.అలాగే ప్రతి రైతు ప్రతి ప్రభుత్వ పథకాలపై అవగాహన పొందాలి అంటే పొలం పిలుస్తోంది కార్యక్రమం లాంటి సమావేశాల్లో పాల్గొనాలని తెలియజేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా పియం కిసాన్ పథకం క్రింద డబ్బులు రాని వారు ఎవరైనా ఉంటే ఒకసారి ఈకేవైసి అయ్యింద లేదా అని తెలుసుకోవాలి అన్నారు.ఏదేని పథకం గురించి సందేహం ఉంటే ఆర్ యస్ కె సిబ్బందిని గాని లేదా వ్యవసాయ అధికారిని గాని సంప్రదించి సమస్యలు పరిష్కరం చేసుకోవాలి అన్నారు.చెన్నారెడ్డిపల్లె గ్రామంలో రైతులు చక్కగా వ్యవసాయము చేస్తూ ఎక్కువగా కూరగాయల పంటలు పండిస్తారు అన్నారు.అలాగే ఖరీప్ లో కంది పంట సాగు చేసిన రైతులు ప్రభుత్వ మద్దతు ధరతో అమ్ముకొనుటకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అన్నారు.ఒక కింటాల్ కంది 7550/-రూపాయలతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అన్నారు.పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ఈకేవైసి పూర్తి చేసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

# పశు వికాస్ దినోత్సవం వేళ, బహుళ వేదికలలో నిర్వహించిన ఎస్ఎంఎస్‌జి ఇండియా క్రెడిట్





కడప, మేజర్ న్యూస్ : భారతదేశంలోని 6 వేదికలలో 517 మంది అభ్యర్థులు పాల్గొనగా "అతిపెద్ద పశువుల సంక్షేమ పాఠం (బహుళ వేదికలు)" కోసం ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను సాధించడం ద్వారా చరిత్ర సృష్టించింది. కంపెనీ 7వ ఎడిషన్ పశు వికాస్‌డే (పీవీడీ)లో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన అతిపెద్ద ఒకరోజు పశువుల సంరక్షణ శిబిరాలు ద్వారా ఈ మైలు రాయిని సాధించారు. ఈ శిబిరాలు 16 రాష్ట్రాలలోని 500 ప్రదేశాల లో ఏకకాలంలో నిర్వహించబడ్డాయి, దీనిద్వారా దాదాపు 1,90,000 మంది లబ్ధిదారులు (1,50,000 పశువులు మరియు 40,000 పశువుల యజమానులు) ప్రయోజనం పొందారు. భారతదేశంలో, గ్రామీణ ప్రాంత జనాభాలో దాదాపు 65-70 శాతం మంది తమ జీవనోపాధి కోసం వ్యవసాయం లేదా వ్యవసాయ సంబంధిత కార్యకలాపాలపై ఆధారపడుతున్నారు. అందువల్ల, వారి జీవనోపాధి ఉత్పత్తి కార్యకలాపాలు, ఆర్థిక శ్రేయస్సులో పశువులు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ విడదీయరాని బంధాన్ని గుర్తించి, ఎస్ఎంఎఫ్ జి ఇండియా క్రెడిట్ 7వ ఎడిషన్ పశు వికాస్ దినోత్సవాన్ని "మేరా పశు మేరా పరివార్" అనే నేపథ్యంతో జరుపుకుంది, ఇది ఈ గ్రామీణ కుటుంబాల జీవితాల్లో పశువుల ప్రాముఖ్యతను పునరుద్ఘాటించింది. వార్షిక పి వి డి కార్యక్రమంలో 6,000 కంటే ఎక్కువ మంది ఉద్యోగులు చురుకుగా పాల్గొన్నారు, ఇది గ్రామీణ సంక్షేమం పట్ల కంపెనీ నిబద్ధతను వెల్లడించింది. ఎస్ ఎం ఎఫ్ జి ఇండియా క్రెడిట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్ శంతను మిత్రా మాట్లాడుతూ, " ఎస్ ఎంఎఫ్ జి ఇండియా క్రెడిట్ వద్ద, అర్థవంతమైన ప్రభావాన్ని సృష్టించే సామాజిక కార్యక్రమాలను ప్రోత్సహించడం పట్ల మేము స్థిరంగా మా నిబద్ధత వెల్లడిస్తున్నాము. భారతదేశ వ్యాప్తంగా 1000ం శాఖల నిర్వహణతో, మా ప్రాథమిక దృష్టి టైర్-2ం ప్రాంతాలపై నిలిచింది, మా శాఖలలో దాదాపు 90 శాతం ఈ ప్రాంతాలలో వ్యూహాత్మకంగా ఏర్పాటు చేయబడ్డాయి. వాస్తవానికి, గత రెండు సంవత్సరాలలో, దాదాపు 300 శాఖలను జోడించాము, అన్నీ టైర్-2ం భౌగోళిక ప్రాంతాలలో ఉన్నాయి. సరైన ఉత్పత్తులు, ఆర్థిక పరిష్కారాలను అందించడం ద్వారా ఆర్థిక చేరికను ప్రోత్సహించడం మా లక్ష్యం, అది కమ్యూనిటీలకు వారి జీవిత చక్రంలోని ప్రతి దశలో వారికి సేవ చేయడానికి మాకు వీలు కల్పిస్తుంది.అంకితభావంతో బహుళ వేదికలలో అతిపెద్ద పశువుల సంక్షేమ పాఠం కోసం గిన్నిస్ ప్రపంచ రికార్డును సాధించడంలో తమ అత్యుత్తమ నిబద్ధత మరియు కృషిని ప్రదర్శించిన మా ప్రతి ఉద్యోగికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం పశు వికాస్ దినోత్సవం పశువుల సంరక్షణలో అంచనాలను అధిగమించడమే కాకుండా, భారతదేశంలోని బహుళ వేదికలలో ప్రత్యేక విజ్ఞాన సెషన్‌లను పరిచయం చేయటం నిజంగా సంతోషముగా ఉంది, ఇది మాకు గిన్నిస్ ప్రపంచ రికార్డును సంపాదించిపెట్టింది." అని అన్నారు. ఎస్.ఎం.ఎఫ్.జి ఇండియా క్రెడిట్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీ స్వామినాథన్ సుబ్రమణియన్ మాట్లాడుతూ "బహుళ వేదికలలో అతిపెద్ద పశువుల సంక్షేమ పాఠాన్ని నిర్వహించినందుకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ నుండి అందుకున్న గుర్తింపు ఎస్ ఎం ఎస్ జి ఇండియా క్రెడిట్‌లోని ప్రతి ఒక్కరికీ గర్వించదగ్గ మరియు నిర్వచించదగిన క్షణం. ఒక కంపెనీగా, మేము అంతర్జాతీయ స్థాయిలో చరిత్ర పుస్తకాలలో మా పేరును లిఖించుకున్నాము. వినూత్నమైన , స్థిరమైన సామాజిక-ఆర్థిక కార్యక్రమాల ద్వారా మేము విస్తృతంగా సేవలందిస్తున్న సమాజాలను ఉద్ధరించడానికి కృషి చేయడం కొనసాగించాలనే విశ్వాసాన్ని ఇది ఇస్తుంది. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో ప్రపంచ రికార్డును నెలకొల్పడం గ్రామీణ సంక్షేమం పట్ల మా అంకితభావాన్ని పునరుద్ఘాటిస్తుంది మరియు వారి జీవితంలోని పలు దశలలో మా ఆర్థిక పరిష్కారాల ద్వారా ఆర్థిక అవకాశాలను అందించడం ద్వారా సమాజాలను శక్తివంతం చేయటం కొనసాగించడానికి మమ్మల్ని ప్రేరేపిస్తుంది" అని అన్నారు. ప్రపంచ రికార్డులను సాధించడంలో దాని గొప్ప వారసత్వంపై ఆధారపడి, ఒకే రోజులో అతిపెద్ద పశువుల సంరక్షణ శిబిరాలను నిర్వహించినందుకు, గతంలో పశు వికాస్ దినోత్సవాన్ని వరల్డ్ రికార్డ్స్ యూనియన్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, బెస్ట్ ఆఫ్ ఇండియా రికార్డ్స్, వరల్డ్ బుక్స్ ఆఫ్ రికార్డ్స్ గుర్తించాయి.

# కాంట్రాక్టు టీచింగ్ ప్యాకల్టీకి జీతాలు పెంచాలి

వేంపల్లె, మేజర్‌న్యూస్:ఆర్జీయూకేటీ పరిధిలోని ట్రిపుల్ ఐటీలో పని చేస్తున్న కాంట్రాక్టు టీచింగ్ ప్యాకల్టీ ఉద్యోగులకు జీతాలు పెంచాలని కాంట్రాక్టు టీచింగ్ ప్యాకల్టీ గెస్ట్ అసోసియేషన్ నాయకుడు నజీర్ హుసేన్ కోరారు. బుధవారం ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమార స్వామి గుప్తాకు కాంట్రాక్టు టీచింగ్ ప్యాకల్టీ గెస్ట్ అసోసియేషన్ తరుపున జీతాలు పెంచాలంటూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018లో జాయిన్ అయిన కాంట్రాక్టు గెస్ట్ ఫ్యాకల్టీ కి ఉద్యోగంలో చేరే సమయంలో రూ 25 వేలు ఇవ్వడం జరిగిందని చెప్పారు. కాంట్రాక్టు ప్యాకల్టీగా 7 సంవత్సరాలు నుండి ఉద్యోగం చేస్తున్న ఇప్పటి వరకు ఆర్జీయూకేటీ పైసా కూడ జీతం పెంచలేదని చెప్పారు. టిడిపి పాలనలో కాంట్రాక్టు ప్యాకల్టీగా చేరారనే కారణంతో గత వైసిపి ప్రభుత్వం జీవో నెంబరు 110ని అమలు చేయమని చెప్పడం జరిగిందని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు అవుతున్నా 110 జీవోను అమలు చేయలేదని వాపోయారు. జీవో 110 ప్రకారంగా బేసిక్ పేమెంట్ రూ 33 వేల రూపాయలు తోపాటు యాన్యువల్ ఇంక్రిమెంట్ రూ 1000 కలిపితే కాంట్రాక్టు ప్యాకల్టీ ఉద్యోగులకు రూ 39 వేలు జీతం రావాల్సి ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వం కాంట్రాక్టు ప్యాకల్టీని గుర్తించి ఫిబ్రవరి మాసం నుండి నైనా జీతాలు పెంచి శాశ్వత పరిష్కారం చేయాలని కోరారు. స్పందించిన డైరెక్టర్ కుమారస్వామి గుప్తా ఆర్జీయూకేటీ విసికి పంపి కాంట్రాక్టు ప్యాకల్టీలకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

# తొలగింపు . . నేడు కొనసాగింపు . . !

కాశినాయన, మేజర్‌న్యూస్: కాశినాయన మండలం నరసాపురం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు పరిధిలో గతంలో గొంటువారిపల్లి, ఉప్పలూరు, బ్యాంకు మిత్రలుగా విధులను సక్రమంగా నిర్వహించకుండా వెలుగు కార్యాలయంలో ఆనిమెటర్ (వివో) లుగా నిర్వహిస్తూ పలు రకాల ఆరోపణలు రావటంతో అప్పటి బ్యాంకు మేనేజర్ సత్య నారాయణ గొంటువారిపల్లి , గంగణపల్లి బ్యాంకు మిత్రలను ఇద్దరినీ తొలగించడం జరిగింది. తొలిగించిన 5 నెలలోపే గొంటువారి పల్లి గ్రామానికి గతంలో పని చేసిన బ్యాంకు మిత్ర హుసేనయ్యను కుమారుడిని నియమించుకోగలిగారు. బ్యాంకు అధికారుల అండ పుష్కలంగా ఉన్నాయి అని చెప్పడానికి మరొక ఉదాహరణ వెలుగులోకి వచ్చింది. స్థానికేతురునికి బ్యాంకు మితగా నియమించిన బ్యాంకు మేనేజర్ : వరి కుంట్ల గ్రామానికి బ్యాంకు మిత్రగా విధులను నిర్వహిస్తున్న వ్యక్తి తన వ్యక్తిగత కారణాలతో విధులకు రాజీ నామను చెయ్యడం జరిగింది . రాజీనామా తో ఖాళీ గా ఉన్న బ్యాంకు మిత్ర (పోస్ట్ ) ను నియామకం తిరిగి అదే గ్రామానికి చెందిన లేదా ఆ బ్యాంకు మిత్ర పరిధిలో ఉన్న గ్రామాలు వరి కుంట్ల , నాయునిపల్లి , ఆకుల నారాయణ పల్లి , గ్రామాల వారితోనే నియమించిల్సింగా బ్యాంకు ఉన్నత అధికారుల ఆదేశాలు . కానీ అవిన్ని ఏమి పట్టనట్లుగా బ్యాంకు మేనేజర్ గతంలో ఉప్పులూరు బ్యాంకు మిత్ర గా , వరి కుంట్ల (వివో) ఆని మెటర్ గా విధులను నిర్వహిస్తు పలు రకాల ఆరోపణలు ఎదుర్కొంటున్న చిన్నయ్య అనే వ్యక్తికి తిరిగి వరికుంట్ల కు బ్యాంకు మిత్ర నియమించడం పట్ల ఆయ గ్రామాల ప్రజలు , స్థానికులు, వీరికి స్థానికులు ఎవరు వీరికి కనపడలేదా అని చర్చించుకుంటున్నారు . పెట్టుబడి సహాయం కోసం బ్యాంకు అధికారుల చుట్టూ రైతులు నిత్యం వస్తుంటారు : పట్టా దారు పాసుపుస్తకాలు తాకట్టు పెట్టిన సకాలములో బ్యాంకు అధికారులు రైతులకు సమాధానం చెప్పడం లేదు.

# వైభవంగా ముగిసిన శ్రీ రంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలు

## ఉదయం చక్రస్నానం -హంస వాహనంపై కొలువుతీరిన శ్రీ రంగనాథ స్వామి

పులివెందుల, మేజర్‌న్యూస్ : మధ్యరంగ క్షేత్రంగా ప్రసిద్ధికెక్కిన పులివెందుల శ్రీ రంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలు తొమ్మిది రోజులు పాటు అంగరంగ వైభవంగా ఎంతో సంబరంగా కొనసాగి బుధవారం నాటికి ఘనంగా ముగిశాయి. ఈనెల 11వ తేదీ న ప్రారంభమైన శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో శ్రీ రంగనాథ స్వామి వారి కళ్యాణం, బ్రహ్మరథోత్సవ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈవో కొట్టే వెంకట రమణల పర్యవేక్షణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా అన్ని చర్యలు తీసుకున్నారు. తొమ్మిది రోజులపాటు పులివెందుల భక్తి సాగరంలో ఓలలాడింది. శ్రీ రంగనాథ స్వామి నీ ప్రతిరోజు వివిధ వాహనాల్లో అలంకరించి స్థానిక పూలంగళ్ళ సర్కిల్లోని మండపంలో కొలువు తీర్చి భక్తుల సందర్శనార్థం ఉంచారు. శ్రీరంగనాథ స్వామి వారిని దర్శించుకునేందుకు రాయలసీమ వ్యాప్తం గానే కాకుండా కర్ణాటక ,తమిళనాడు, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. బ్రహ్మోత్సవాల సంద ర్భంగా ప్రతిరోజు రాత్రి 8 గంటలకు వివిధ సాంస్కృతిక కార్యక్ర మాలను వైభవంగా నిర్వహించారు. దేవస్థానం ఆధ్వర్యంలో చిన్నారుల నృత్య ప్రదర్శనలు, డ్రామాలు హరికథ, చెక్కభజనలు ఇతర కార్యక్ర మాలను వైభవో పేతంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు సోమేపల్లి కృష్ణరాజు శర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం భూపాల్ శర్మ, శశిధర్ శర్మ ,నాగ ఫణింద్ర శర్మ, రాజసింహ శర్మ లు స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిరంతరం నిర్వహించారు.

**హంస వాహనంపై చివరి రోజు శ్రీ రంగనాథుని దర్శనం.**

శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి రోజైన



బుధవారం హంస వాహనంపై శ్రీ రంగనాథ స్వామి తన దేవరులతో కలిసి కొలువుతీరి భక్తులకు దర్శనమిచ్చారు. హంస వాహనంపై కొలువుతీరిన శ్రీ రంగనాథ స్వామి వారిని భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల చివరి రోజు చక్రస్నానాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారిని పట్ట ణంలోని పురవీధులలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు, సీఈఓ అల్లం రంగనాయ కులు, ఆలయ కార్యవర్గ సభ్యులు దశరధ రామయ్య, మాధవాచారి ఆలయ సిబ్బంది పురుషోత్తం, విజయ్, శ్రీరంగ సేవకులు రవి, వాయి ద్య బృందాలు పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# బిసి కార్పొరేషన్‌లోన్ల ఇంటర్వ్యూ కార్యక్రమం



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : సింహాద్రిపురం మండల ప్రజా పరిషత్ సభా భవనంలో బీసీ కార్పొరేషన్‌కు సంబంధించి లోన్ల కోసం అప్లై చేసుకున్న లబ్ది దారు లను పిలిపించి ఇంటర్వ్యూ చేయడం జరిగింది. ఇందులో బ్యాంకు ప్రతినిధులు, సింహాద్రిపురం మండలం పంచాయతీ కార్యదర్శులు, మండలం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి క్రిష్ణ మూర్తి గారు మరియు మండల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి గారు , మండల ఈవోపీఆర్డీ పద్మనాభరెడ్డి గారు, ఈ ప్రక్రియను అంతా పర్యవేక్షించడం జరిగింది. ఇందులో మండలంలో 353 మంది బీసీ లోన్ కోసం అప్లై చేసుకునగా 252 మంది ఇంటర్వ్యూ హాజరై తమ ఇంటర్వ్యూ ప్రక్రియను పూర్తి చేసుకోవడం జరిగింది. దీనికి సంబంధించి లోన్ల వివరాలు త్వరలోనే పంపిస్తామని బ్యాంకు ప్రతినిధులు చెప్పడం జరిగింది.

# దాతృత్వం చాటుకున్న నారాయణ పాఠశాల కరస్పాండెంట్ కొట్టే నారాయణ రెడ్డి



వేంపల్లి మేజర్‌న్యూస్: సత్యసాయి జిల్లా ఎన్.పి. కుంటలోని కస్తూరిబా పాఠశాలకు చెందిన పదవతరగతి విద్యార్థులు కు ఎగ్జామ్స్ కు సంబంధించిన మెటీరియల్ లో భాగంగా ప్యాడ్‌లను పరీక్ష సామగ్రిని వేంపల్లి నారాయణ ఇంగ్లీష్ మీడి యం స్కూల్ మరియు జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ నారాయణ రెడ్డి విద్యార్థులకు అందించారు.విద్యార్దులు మరియు కస్తూరిబా పాఠశాల అధ్యాపకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన

కడప, మేజర్‌న్యూస్ : కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో అర్థశాస్త్ర విభాగము మరియు చరిత్ర విభాగం ఆధ్వర్యంలో అధ్యాపకులు మరియు విద్యార్థులు పాఠ్యాంశంలో భాగముగా ఆదనపు విజ్ఞానము కొరకు క్షేత్ర పర్యటన చేయడం జరిగింది. ఈ క్షేత్ర పర్యటనలో విద్యార్థులు మొదట చారిత్రాత్మక ప్రదేశమైన తాళ్లపాకను సందర్శించి అక్కడ విశేషాలను గురించి తెలుసుకోవడం జరిగింది. తాళ్లపాకను సందర్శించినప్పుడు అక్కడ విశిష్టతను గురించి అధ్యాపకులు విద్యార్థులకు వివరించడం జరిగింది. తాళ్లపాక అన్న మాచార్యుల వారు జన్మించిన స్థలం. అన్నమాచార్యులు వారు మరియు పద కవితా పితామహుడు మరియు తొలి తెలుగు వాగ్గేయకారుడు. అన్నమయ్య తిరుమల వెంకటేశ్వర స్వామిని, అహోబిల నరసింహస్వామి మరియు ఇతర వైష్ణవ దేవతలను స్తుతిస్తూ చేసిన 33 వేలకు పైగా కీర్తనలు ఎంతో ప్రాచుర్యం పొందడం జరిగినది. అన్నమయ్య రచించిన గేయాలు, పాటలు, పద్యాలలో భక్తిపారవశము నిండి ఉండేది. తరువాత శ్రీకాళహస్తి దేవాలయాన్ని సందర్శించి అక్కడ విశిష్టతను గురించి విద్యార్థులు తెలుసుకోవడం జరిగింది. ఈ క్షేత్ర పర్యటన ద్వారా విద్యార్థులను చారిత్రక కట్టడాలను వాటి విశిష్టతను గురించి తెలుసుకోవడమే కాకుండా ఇలాంటి పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడం వల్ల పర్యాటక రంగము అభివృద్ధి చెందుతుంది. టూరిజం వల్ల రాష్ట్రానికి, దేశానికి రవాణా సౌకర్యాలు పెంపొందించబడి, ఉద్యోగ అవకాశాలు పెరిగి ప్రజల ఆదాయలు పెరుగుతాయని విద్యార్థులు తెలుసుకోవడం జరిగినది. తర్వాత శ్రీ కాళహస్తి సమీపంలో ఉన్న హిందుస్థాన్ కోకా కోలా ప్రైవేట్ లిమిటెడ్ ను సందర్శించి ఆ కంపెనీలో జరిగే శీతల పానీయాల ఉత్పత్తి గురించి, వాటి తయారీలో ఉపయోగించే పదార్థాల గురించి, తయారు చేసే విధానం గురించి, ప్యాకింగ్ గురించి, లేబ్లింగ్ గురించి, సాంకేతిక పరిజ్ఞానం గురించి, మార్కెటింగ్ అంశాల గురించి, ఉత్పత్తి, వినియోగం, ఆదాయం గురించి, ఉద్యోగ అవకాశాల గురించి తెలుసుకోవడం జరిగింది. తర్వాత వరదయ్య పాలెం సమీపంలో ఉన్న ఏకం ఆధ్యాత్మిక క్షేత్రం సందర్శించి, క్షేత్ర నిర్మాణం గురించి, విశిష్టత గురించి విద్యార్థులు తెలుసుకున్నారు. ఆధ్యాత్మికత అనేది ఏ ఒక్క



మతానికి కులానికి సంబంధించినది కాదని, ఆధ్యాత్మికత అనేది మనిషి యొక్క మానసిక ప్రశాంతతకు, అంతరంగ ఆనందానికి సంబంధించిన అంశం అని, ప్రస్తుత ప్రపంచంలో విద్యార్థులు నిరంతరము రకరకాల భయాలు,అలజడి, ఆందోళన, ఒత్తిడితో కూడుకున్న జీవితాన్ని అనుభవిస్తున్నారని, ఇలాంటి అలజడి,ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికి, విద్యలో అభివృద్ధి చెందడానికి, విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఆధ్యాత్మికత కూడా విద్యార్థులకు అవసరము అని ఏకం యొక్క నిర్మాతలు మరియు ఆధ్యాత్మిక గురువులు శ్రీకృష్ణాజీ, ప్రీతాజీ యొక్క శిష్యురాలు ఆప్తి జీ ద్వారా విద్యార్థులు తెలుసుకున్నారు. విద్యార్థులు బాహ్య ప్రపంచంలోని ఆటంకాలను ఎదుర్కొని, ప్రశాంత ముగా, ఆనందంగా జీవించడానికి అవసరమైన కొన్ని ధ్యాన సాధనలు కూడా ఆప్తి జీ విద్యార్థులకు నేర్పించి వారిచే సాధన చేయించారు.. మనోహరమైన స్థితిలో జీవిస్తూ విద్యను అభ్యసించినట్లయితే ఉత్తమ ఫలితాలను పొందవచ్చు అని, అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించవచ్చు అని, విద్యకు ఆధ్యాత్మిక తోడైనప్పుడు విద్యార్థులు ఆనందంగా జీవించడమే కాకుండా తోటి వారిని కూడా ఆనందంగా, ప్రశాంతంగా జీవించేదానికి సహాయం చేసిన వారు అవుతారు అని ఆప్తి జీ విద్యార్థులకు బోధించారు. ఈ క్షేత్ర పర్యటనలు విద్యార్థులతో పాటు అధ్యాపకులు డాక్టర్ జి. విజయలక్ష్మి దేవి, డాక్టర్ ఎం. గురు మోహన్ రెడ్డి, డాక్టర్ పి. శచీదేవి, రవి శేఖర్ రెడ్డి, నాగవేణిలో పాల్గొన్నారు.

# భూ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించండి : జెసి అతిథి సింగ్



పోరుమామిళ్ల, మేజర్ న్యూస్: పోరుమామిళ్ల మండల పరిధిలో భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ పేర్కొ న్నారు. గత నెలలో జరిగిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలపై మండల పరిధిలో ఎన్ని అర్జీలు వచ్చాయి. వీటిలో ఎన్ని పరిష్కారమయ్యాయి పెండింగ్ లో ఎన్ని ఉన్నాయి ఆ దిశగా బుధవారం మండల తాసిల్దార్ కార్యాలయంలో ఆరా తీశారు. పెండింగ్ లో ఉన్న అర్జీదారుల భూ సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయమని ఆమె తాసిల్దార్ ను కోరారు. చెన్నారెడ్డి పేటలో తమ భూములను ఆక్రమించుకున్నారని అలాగే ఎస్టీ కాలనీలో భూ సమస్య పై ఆ కాలనీవాసులు జెసి దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్, పోరుమామిళ్ల మండల తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# బిసి కార్పొరేషన్ లోన్లకు 311 మంది హాజరు ఎంపీడీవో వీర కిషోర్



చాపాడు మేజర్ న్యూస్ : బీసీ కార్పోరేషన్ల కింద ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు మండల పరిషత్ కార్యాలయములో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీర కిషోర్ ఆద్వర్యములో బుధవారం సర్టిఫికెట్ల పరిశీలన జరిగింది. ఈ కార్యక్రమం చాపాడు బ్యాంకులైన ( ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ చిన్నగురువలూరు, యూనియన్ బ్యాంక్ చాపాడు)సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మండలము నుండి 393 దరఖాస్తులు ఆన్లైన్ నందు చేయగా వారిలో 311 మంది దరఖాస్తుదారులు హాజరయ్యారని ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమములో దరఖాస్తులను పరిశీలించుటకు బ్యాంక్ మేనేజర్లు, సచివాలయ ఉద్యోగులు, ఐకేపీ సిబ్బంది మరియు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భూమి రిజిస్ట్రేషన్ రైతుకు ఆధారం: ఏఈఓ ఓబయ్య

. కాశినాయన, మేజర్‌న్యూస్ :బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని గోపవరం మండలం, రాచాయపేట గ్రామములో ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి శ్రీ రామక్రిష్ణ, ఆధ్వర్యంలో రాచాయపేట రైతు సేవా కేంద్రం వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య ఈ కార్య క్రమాన్ని నిర్వ హించ డం జరిగింది. సచివాలయం సిబ్బంది పిఎస్ నిఖిత, మహిళపోలీస్ మణి, డిజిటల్ అసిస్టెంట్ విజయ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రవి కూడా ఇందులో పాల్గొని సహాయం చేసారు. ఈ సందర్భంగా రైతులు రిజిస్ట్రేషన్ చేపించుకోకపోతే మీకు రావాల్సిన ఏ పథకం రాదు దయచేసి ప్రతి రైతు మీ ఆధార్ సర్వే నెంబర్ ఆధార్ కి లింక్ అయిన మొబైల్ నెంబర్ మీ దగ్గర ఉంచుకొని రైతు సేవా కేంద్రం కి రావాలి కాల్ చేసి రైతులు అందరికి తెలిజేయడం ఏమిటంటే మనిషి కి ఆధార్ నెంబర్ ఎలాగో భూమికి ఆధార్ అంత ముఖ్యం ఈ నెలలో 19వ విడత పడుతుంది ఈ విడత పడాలంటే ప్రతి రైతు రిజిస్ట్రేషన్ ఈ రోజు చేసుకోవాలి కాబట్టి అందరు రైతులు చేపించుకోవాలని మనవి.

## ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలి



ఖాజీపేట, మేజర్‌న్యూస్: మండలంలో వరుస దొంగతనాల నేపథ్యంలో ఖాజీపేట సిఐ మోహన్ ప్రజలను అప్రమత్తం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు . ఇందులో భాగంగా పోలీసులు గ్రామగ్రామానికి తిరుగుతూ ప్రజలతో మమేకమవుతూ పలు జాగ్రత్తలు , సూచనలు చేస్తున్నారు. గ్రామాల యందు ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా వేరే ఊరికి వెళ్ళవలసి వచ్చినచో వారి వివరాలు స్టేషన్ నందు ఇవ్వాలని అలా ఇచ్చినచో ఆ ఇంటిపై ప్రత్యేక నిఘా ఉంటుందనీ తెలిపారు. గ్రా మాల యందు కొత్తవారు, అనుమాస్పాదంగా ఎవరైనా సంచరిస్తుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు తెలియచేసారు. ప్రజలను అప్రమత్తం చేసే ఈ కార్యక్రమంలో ఖాజీపేట పోలీసులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాలలో బాలికలకు చలికోట్లు పంపిణీ




కలసపాడు, మేజర్‌న్యూస్ : మండలంలోని స్థానిక పెండ్లిమర్రి కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదువుతున్న బాలికలకు పోరుమామిళ్ల చిత్త శౌ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సహకాంముతో 237 మందికి, సంస్థ వ్యవస్థాపకులు, చిత్తా, తోమాస్ రెడ్డి, డాక్టర్ గీతా దంపతులు ఉచితంగా చలి కోట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గీత మాట్లాడుతూ, హాస్టల్లో చదువుకుని బాలికలకు చలికాలం వచ్చినప్పుడు చలికి చాలా ఇబ్బంది పడుతున్నారనే ఉద్దేశంతో ఈ చలికోట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మీరు కూడా మంచిగా కష్టపడి చదివి మంచి ఫలితాలను సాధిస్తారని ఆశిస్తున్నామన్నారు. తదనంతరం పాఠశాల ప్రిన్సిపల్ రెడ్డి జ్యోతి సిబ్బంది కలసి ఎఫ్సీఎన్ సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీ,ఈ బిసీ,కార్పొరేషన్‌లోన్ లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు



కలసపాడు మేజర్ న్యూస్ :కలసపాడు మండలం లో ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మహబూబ్ బీ ఆధ్వర్యంలో బీసీ కార్పొరేషన్ కు సంబంధించి లోన్ల కోసం అప్లై చేసుకున్న లబ్ధిదారులకు ఇంటర్వ్యూ చేయడం జరిగింది. ఇందులో బ్యాంకు ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, . ఇందులో 331 మంది బీసీ లోన్ కోసం అప్లై చేసుకున్నారు లభ్యదారులకు ఇంటర్వ్యూ ప్రక్రియను పూర్తి చేసుకోవడం జరిగింది. దీనికి సంబంధించి లోన్ల వివరాలు త్వరలోనే పంపిస్తామని బ్యాంకు ప్రతినిధులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది సచివాలయ సిబ్బంది మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్న చెప్పలి గ్రామంలో పొలం పిలుస్తుంది

### మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహా రెడ్డి




కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం మండల పరిధిలోని చిన్న చెప్పలి గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు సహాయ వ్యవసాయ సంచాలకులు పాల్గొని వారు మాట్లాడుతూ రైతు గుర్తింపు సంఖ్య నమోదును ప్రతి రైతు తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు.రైతులు వారి ఆధార్ నెంబరు , ఆధార్ అనుసంధానిత ఫోన్ నెంబరు, భూమి రికార్డుల వివరాలను తీసుకుని వారి గ్రామంలోని రైతు సేవ కేంద్రంలో సిబ్బందిని సంప్రదించి తప్పనిసరిగా రైతు గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకోవాలని తెలియజేశారు. రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకుకేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య. ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. కావున ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమి గల రైతును గుర్తించడంలో తోడ్పడి వారికి ప్రభుత్వం నుంచి వచ్చు వివిధ సబ్సిడీలు పంటల బీమా వంటి ప్రయోజనాలను పొందేలా చేస్తుంది. ప్రభుత్వ పథకాలు నిరవధికంగా పొందేందుకు భూ ఆధార్ రైతు పథకాలైన పీఎం కిసాన్ చెల్లింపులు, అన్నదాత సుఖీభవ, పంటల బీమా పంట రుణాలపై వడ్డీ రాయితీ, సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు తదితర పథకాలను నేరుగా పొందే వీలు కలుగుతుందని తెలియజేశారు. కావున ప్రతి రైతు వెంటనే తమ వివరాలు నమోదు చేసుకుని వారి కుటుంబంలోని భూమి హక్కుదారులతోపాటు వారి గ్రామంలోని ఇతర రైతులు వారి గ్రామంలోనే భూమి ఉండి ఇతర ప్రదేశాల్లో నివసించే భూహక్కుదారులందరూ నమోదు చేసుకోవాలని తెలియజేశారు. మండల వ్యవసాయాధికారి ఏం సరస్వతి మాట్లాడుతూ, పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వేరుశెనగ , నూగు మరియు కొర్ర పంటలను పరిశీలించి సస్యరక్షణ చర్యలను వివరించారు. కంది పంటను సీడ్ ప్రొక్యూర్మెంట్ కొరకు వారి పరిధిలోని రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. కొర్ర పంటలో ఆకు మచ్చు తెగుళ్లను నివారించడానికి లీటరు నీటికి 0.5 గ్రాముల ట్రై సైక్లోజల్ లేదా ఒక గ్రామం కార్బన్డిజం 75% డబ్ల్యూ పి.మందును లీటరు నీటికి కలిపి మొక్కలపై పిచికారి చేయాలని తెలియజేశారు. వరిలో కాండం తొలుచు పురుగు మరియు ఆకుముడత ఆశించిన ఎడల, చిరుపొట్ట దశలో ఎకరానికి కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 4జి గుళికలు 8 కిలోలు లేదా కార్బోఫ్యురాన్ 3%+% గుళికలు 10 కిలోలు లేదా 0.4 గుళికలు నాలుగు కిలోలు వేసుకోవాలి. తెగులు సోకిన పొలానికి నత్రజని ఎరువుల వాడకాన్ని తగ్గించాలి. సిఫారసు చేసిన పొటాష్ ని మ్యూ రేట్ ఆఫ్ పొటాష్ రూపంలో రెండు దఫాలుగా నాట్లు వేసే సమయంలోను మరియు చిరుపట్ట దశలోను వేసుకోవాలని తెలియజేశారు ఈ పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ఫార్మర్ ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు, సుప్రియ, మరియు రైతులు పాల్గొన్నారు

## అనాధ అభాగ్యులకు అభి ట్రస్ట్ వారు ఆపద్బాంధవులు



కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం నగర పంచాయతీలోని ఆర్ఎస్ రోడ్డు వద్ద మిషన్ వీధిలో ఇంటింటికి వెళ్లి బిక్షటన చేసుకుంటూ ఉండి అక్కడే ఉన్న ఒక ఇంటి వద్దకు వెళ్లి బిక్షటన చేసుకుంటూ ఉండే సమయంలో ఆ వ్యక్తి కి ఫిట్స్ రావడంతో అక్కడే ఉన్న కాలువ మీద పడడంతో తలకు రక్త గాయాలు అయ్యాయి. అయినా కూడా ఆ వ్యక్తికి ఫిట్స్ తగ్గలేదు. అక్కడున్నవారు అభి చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు లక్ష్మణ్, రాము, లు ఫోన్ ద్వారా అభి ట్రస్ట్ చైర్మన్ చైర్మన్ డాక్టర్ ఎన్. విజయబాబుకు విషయం తెలుపగా అక్కడికి వెళ్లి కమలాపురం ఎస్సై ప్రతాపరెడ్డి సార్ కు తెలుపగా అతనిని తొందరగా హాస్పిటల్ కు తీసుకువెళ్లండి అని ఎస్ ఐ తెలిపారు. 108 లో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లాగా ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్ కు బిక్షతన చేసే వ్యక్తిని ట్రస్ట్ సభ్యుడు లక్ష్మణ్ తీసుకువెళ్లారు.

## అదనపు కట్నం కోసం వేధింపులు

### కేసు నమోదు చేసిన ఎస్ఐ కొండారెడ్డి,

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని పాత పోస్ట్ ఆఫీస్ వీధిలో నివాసం ఉంటున్న ఖాన్ అహమ్మద్ అఫ్సర్ బాను అను ఆమె తన భర్త అయిన ఫయాజుద్దిన్ మరియు కుటుంబ సభ్యులు మానసికంగా, శారీరకంగా అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని, అలాగే అత్త, మామ మరియు మరిది మీద పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా పోరుమామిళ్ల ఎస్ఐ.కొండారెడ్డి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## మద్యం సేవించి స్కూటర్ నడిపిన వ్యక్తి అరెస్ట్

పోరుమామిళ్ల మేజర్ న్యూస్: పోరుమామిళ్ళ పట్టణం లోని పోలీస్ చెక్ పోస్ట్ వద్ద మద్యం సేవించి వాహనాలు నడుపుతున వ్యక్తులను బ్రీత్ అనలైజర్ తో పోరుమామిళ్ల సబ్ ఇన్స్పెక్టర్.కొండారెడ్డి చెక్ చేయగా మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడుపుతున్న దైపు నారాయణ అను వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## మాతమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



కాశినాయన, మేజర్‌న్యూస్ : కాశినాయన మండలంలోని బాలాయపల్లె పంచాయతీ నూతనంగా గుడి ప్రతిష్ట కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగానే నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని కార్యక్రమానికి గ్రామస్తులు ఆహ్వానం మేరకు బద్వేల్ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త రితీష్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. వేద పండితుల మధ్య అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు కార్యక్రమాన్ని రితీష్ రెడ్డి చేతులు మీదుగా చేయించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి భక్తుల వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చారు. ఈనెల 17 నుండి 19 వరకు జరిగిన విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ప్రతిరోజు వివిధ కార్యక్రమాలను ప్రత్యేక పూజలను అభిషేకాలు చేపట్టారు. అందులో భాగంగా ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాలు భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు ఉపాధ్యక్షుడు బంగారు గురువు రెడ్డి హొండా రవీంద్రారెడ్డి రాజారెడ్డి కృష్ణారెడ్డి వేణుగోపాల్ రెడ్డి మండలం ప్రతి ఒక్క పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది

# తిరుపతిలో అంతర్జాతీయ దేవాలయాల సదస్సు

– హాజరైన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** తిరుపతిలో జరుగుతున్న అంతర్జాతీయ దేవాలయాల సదస్సుకు ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,కాళహస్తి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,నగరి ఎమ్మెల్యే బానుప్రకాష్ తదితరులు హాజరు కాగా మదనపల్లి నుండి తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు శాప్ ఛైర్మన్ రవి నాయుడు,పంతగాని నరసింహప్రసాద్,రాజంపేట పార్లమెంట్ జనరల్ సెక్రటరీ దొరస్వామినాయుడు అధికారులు,టీడీపీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ దేవాలయాల ఆవశ్యకత, ప్రపంచంలోని వివిధ ఆలయాల ప్రాముఖ్యత, హిందూధర్మ పరిరక్షణ తదితర అంశాలపై ఈ సదస్సులో చర్చించడం జరిగిందన్నారు.ఇది ఒక అద్భుత కార్యక్రమమని,నారా లోకేష్ ప్రసంగం ఆకట్టుకుందని ఆయన కితాబునిచ్చారు.ఇంతటి మంచి కార్యక్రమానికి తాను హాజరు కావడం ఆనందంగా ఉందని వెల్లడించారు.

# సజావుగా బీసీ కార్పొరేషన్ దరఖాస్తుదారుల ఇంటర్వ్యూలు



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలానికి కేటాయించిన బి.సి, కాపు కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు మొత్తము 266 మంది అందుకు గాను హాజరు అయినవారు 236 మంది. ఎంపిడిఓ అధ్యక్షతన 19-2-2025 వ తేదీ బుధవారం ఉదయం 10.30గంటలకుఎంపిడిఓ కార్యాలయం, చిట్వేలు నందు దరఖాస్తు దారులకు అన్ని బ్యాంకుల ప్రతినిధుల సమక్షంలో ఈ ఇంటర్వ్యూలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమమునకు చిట్వేల్ తహశీల్దారు చిట్వేల్ మండల్ పరిషద్ అబివృద్ధిఅదికారి చిట్వేల్ బ్యాంక్ మేనేజర్ చిట్వేల్ బ్యాంక్ మేనేజర్ నాగవరం బ్యాంక్ మేనేజర్ నగిరిపడు బ్యాంక్ మేనేజర్చిట్వేల్ మండలం గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించడమైనది.



# ప్రభుత్వ స్థలాలలో నిర్మాణాలు కూల్చివేత

**రాజంపేట, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రాజంపేటలో స్థానిక రెవెన్యూ సిబ్బంది అక్రమ కట్టడాలపై బుధవారం కొరడా ఝులిపించారు. పట్టణంలోని కూచివారిపల్లి పంచాయతి సర్వే నెంబర్ 584కి సంబంధించి ఎన్టీఆర్ కాలనీ సమీపంలోని అక్రమ కట్టడాన్ని జేసిబిల సాయంతో రెవెన్యూ సిబ్బంది తొలగించారు.అక్రమ కట్టడాలు కట్టడానికి కూల్చే సమయంలో గ్రామస్తులు అడ్డుకోవడంతో రెవిన్యూ అధికారులకు కబ్జాదారులకు మధ్య తీవ్రవాగ్వివాదం జరిగింది.పోలీసుల రంగ ప్రవేశంతో వాగ్వాదం సద్దుమణిగింది.అక్రమ కట్టడాన్ని దగ్గరుండి రెండు జెసిబిల సాయంతో సబ్ కలెక్టర్ వైఖోమ్ నదియా దేవి, తహసిల్దార్ పీర్ మున్నీ కూల్చి వేస్తున్నారు.దగ్గరుండి తాహసీల్దార్, మన్నూరు సీఐ, రాజంపేట పోలీసులుతొలగింపులను పర్యవేక్షిస్తున్నారు.



# మల్లయ్య కొండపై తాగునీటి బోరుకు శ్రీకారం



**తంబళ్లపల్లె , మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని మల్లయ్య కొండ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ పరిధిలో మల్లయ్య కొండ చరిత్రలో మొదటిసారిగా భక్తుల దాహార్తి తీర్చడానికి తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆదేశాల మేరకు తాగునీటి బోరుకు శ్రీకారం చుట్టారు. బుధవారం కొండపై తాగునీటి బోరు డ్రిల్లింగ్ కు ఆలయ ప్రధాన అర్చకుడు ఈశ్వరప్ప స్వామి ఆధ్వర్యంలో మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సిద్ధమ్మ దంపతులు పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ మల్లయ్య కొండలో బోర్ డ్రిల్లింగ్ వెయ్యడం ఓ చరిత్ర అని భవిష్యత్తులో భక్తులకు శాశ్వత నీటి పరిష్కారానికి జయచంద్ర రెడ్డి తీసుకున్న నిర్ణయం ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉత్తమ రెడ్డి, ఈవో ముని రాజా, రికార్డ్ అసిస్టెంట్ కొండకిట్ట, కృష్ణమూర్తి నాయుడు,రామలింగారెడ్డి, సుధాకర్ రెడ్డి, సామిరెడ్డి, సోమశేఖర్, సుధాకర్,టిడిపి నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# పీలేరు మండల సర్వేయర్‌గా కీర్తన బాధ్యతలు స్వీకరణ




**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** పీలేరు మండల సర్వేయర్‌గా కీర్తన బుధవారం బాధ్యతలు స్వీకరించారు . గతంలో ఇక్కడ పనిచేస్తున్న సర్వే కిరణ్మయి గుర్రంకొండకు బదిలీ కావటంతో కేవీపల్లిలోపనిచేస్తూ పీలేరు బదిలీపైవచ్చిన కీర్తన తహశీల్దార్ భీమే శ్వరరావుకు జాయినింగ్ రిపోర్ట్ అందజేసిబాధ్యతలు తీసుకున్నట్లు తహశీల్దార్ భీమేశ్వరరావు తెలిపారు.

# వాటర్ షెడ్ యాత్రకు రైతుల బ్రహ్మరథం

బావి తరాలకు ప్రతి నీటి బిందువు ఒడిసి పడదాం – పి.ఓ. ఖాజా మొహిద్దిన్




**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలం రేణుమాకులపల్లెలో చేపట్టిన వాటర్ షెడ్ యాత్ర రైతులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొని ఓ పండుగ వాతావరణంలా బ్రహ్మరథం పట్టారు. బుధవారం పిఓ ఖాజా మొహిద్దీన్ ఆధ్వర్యంలో వాటర్ షెడ్ యాత్రలో భాగంగా గ్రామంలో పెద్ద ఎత్తున అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి నీటి బొట్టు ను కాపాడుకుందాం, నీటి వృధాను అరికడదాం, భూగర్భ జలాలు పెంచుకుందాం, మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడుకుందాం నినాదాలతో రేణుమాకులపల్లి మారుమ్రోగింది. ఈ సందర్భంగా వాటర్ షెడ్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిఓ ఖాజా మొహిద్దిన్ మాట్లాడుతూ తంబళ్లపల్లి మండలంలో చేపట్టిన వాటర్ షెడ్ పనులతో భూగర్భ జలాలు గణనీయంగా పెంపొందినట్లు చెప్పారు. రేణుమాకులపల్లి వాటర్ షెడ్ అభివృద్ధి పనులకు రూ4.67.87 లక్షలు మంజూరు కాగా అందులో 34 లక్షలతో 22 పనులు రాతి కట్టడాలు, చిన్న ఊట కుంటలు, పర్కులేషన్ ట్యాంకులు, కందకాలు నిర్మాణం తో పాటు జిపిఏ లో సిమెంట్ బెంచ్ లు, పశువుల బోను, హెల్త్ క్యాంప్, సోలార్ లైట్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దీంతోపాటు పి ఎస్ ఏ లో టార్పాలిన్ పట్టలు, పవర్ స్ప్రేయర్లు, గడ్డి కత్తిరించే మిషన్లు, బ్యాటరీ స్ప్రేయర్లు, బ్రష్ కట్టర్లు, ఫాస్ట్ స్ప్రేయర్లు, 5, 9, మడకలు, ఆయిల్ ఇంజన్లు, మల్చింగ్ షీట్లు, పీవీసీ పైపులు పంపిణీ జరిగిందన్నారు. అనంతరం భూగర్భ జలాలు పెంపొందించడానికి తమ వంతు కృషి చేస్తామని సభకు హాజరైన జనాలతో ప్రమాణం చేయించారు.భూగర్భ జలాల పెంపుకు స్థానిక వాటర్ షెడ్ చైర్మన్, సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నాయకులు, రైతులు, కూలీలు, ప్రజలు అందించిన సహకారం మరువరానిదని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టీవోలు హిమబిందు, మేఘనాధమ్, దీపక్ కుమార్, హైస్కూల్ హెడ్మాస్టర్, రైతులు, ప్రజలు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.